నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 20, మార్చి 2026 | 16 పేజీలు







## అడుగడుగునా సమస్యలు

వేధిస్తున్న సిబ్బంది కొరత

కుప్పకూలుతున్న వైద్య వ్యవస్థ

వైద్య ఆరోగ్యశాఖలో యథేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ డిప్యూటేషన్లు

ఖాళీ కుర్చీలతో నడుస్తున్న ఆరోగ్య కేంద్రాలు

పల్లె ప్రజానీకానికి అందని ద్రాక్షల మారిన ఆరోగ్య సేవలు

268 ఖాళీలు.. ఇది వైద్యశాఖా?లేదా ఖాళీ శాఖా

ఏళ్ల తరబడి నుంచి కొనసాగుతున్న డిప్యూటేషన్ల పై దృష్టి సారించిన జిల్లా కలెక్టర్




# ఆరోగ్య కేంద్రాలకు.. సుస్తీ

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు తీవ్ర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. పల్లె ప్రజలకు అందాల్సిన ప్రాథమిక వైద్య సేవలు క్రమంగా అందని ద్రాక్షలుగా మారుతున్నాయి. సిబ్బంది కొరత, ఖాళీ పోస్టులు, వైద్య ఆరోగ్యశాఖలో కొనసాగుతున్న అక్రమ డిప్యూటేషన్లు పరిస్థితిని మరింత దిగజార్చుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు , ఉపకేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది తీవ్ర కొరతతో సేవలు స్తంభించి పోతున్నాయి. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, పలు కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉండగా, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులు కూడా గణనీయంగా ఖాళీగా ఉన్నాయి.

యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త :

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ఉపకేంద్రాలు పూర్తిగా సిబ్బంది లేక మూతపడినట్లే పరిస్థితి నెలకొంది. జిల్లాలోని కొన్ని ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్ లేకుండా రోజులు గడుస్తుండటం, ఒక్క నర్సు ఆధారంగా సేవలు కొనసాగుతున్న దుస్థితి నెలకొన్నదన్న ఆరోపణ సైతం లేకపోలేదు. మరికొన్ని కేంద్రాల్లో ఒకే వైద్యుడు రెండు, మూడు కేంద్రాలకు అదనపు బాధ్యతలు నిర్వహించాల్సి వస్తోంది.


2 లో..






2 లో..


# ప్రపంచానికి.. తొలి ఉషస్సు

రుచుల పండుగ ఉగాది

తెలుగుతనాన్ని అందంగా చూపే పండుగ ఉగాది

పంచాంగ శ్రవణం నిర్వహణ

భక్తిశ్రద్ధలతో ఉగాది పర్వదిన వేడుకలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉగాది పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తలంటు స్నానాలను ఆచరించి గృహాల్లో గుమ్మాలకు మామిడి ఆకులను కట్టారు. ఆలయాలలో ప్రత్యేక పూజలను చేపట్టారు. నూతన తెలుగు సంవత్సరాది లో అంతా మంచి జరగాలని చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి కావాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాదిని ఆరు రుచుల పండుగగా పేర్కొన్నారు. గృహాల్లో పులుపు, చేదు, కారం, వగరు, తీపి, ఉప్పు తో తయారుచేసిన ఉగాది పచ్చడిని సేవించారు. గృహాల్లో కుటుంబ సభ్యులంతా పచ్చడి సేవించి పచ్చడి ప్రాధాన్యతను తెలుసుకున్నారు. జీవితంలో ఎన్నో అనుభూతులు కలుగుతాయి. అందుకే ఉగాది అన్ని రుచులతో అన్ని అనుభూతులతో జరుపుకునేలా చేస్తుంది. రుచిలో సంస్కృతి, సౌందర్యం, అనుభూతి ఉంది. ప్రజలను రుచులకు ఉగాది అంకితం చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వివిధ ఆలయాలలో

# ఆలయంలో విశేష కళ్యాణోత్సవం

యాదగిరిగుట్ట మార్చి 19 (ప్రభాతవార్త )

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం స్వామి అమ్మ వాళ్లకు ఉగాది నూతన పరాభవనామ సంవత్సరం పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు విశేష కళ్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు ఉదయం ఆల అర్చకులు పంచామృతాలతో అభిషేకించి పట్టువస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికలతో శుబాయమానంగా అలంకారం చేశారు.




2 లో..


అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేక పీఠాన్ని అదృష్టం చేసి స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించే విధంగా ఆలయ సాంప్రదాయాలతో పూర్తి చేశారు. అలాగే ఆలయంలో స్వామి అమ్మ వాళ్లకు సువర్ణ పుష్పార్చనను నిర్వహించారు. అందంగా అలంకరించిన స్వామి అమ్మవార్ల ఉత్సవ

# కృత్రిమ పానీయాలు మానేద్దాం.. సహజ పానీయాలు సేవిద్దాం

నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

నల్గొండ టౌన్ మార్చి 19 ప్రభాతవార్త:

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా మరియు జ్ఞాన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కె. రాఫెల్ మరియు నర్రా శేఖర్ రెడ్డి అధ్యక్షతన నల్గొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్ వద్ద ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం నిర్వహించారు.




2వ పేజీలో..

## ఆరోగ్య కేంద్రాలకు సుస్తీ

### మొదటి పేజీ తరువాయి..

ఫలితంగా రోగులకు సమయానికి చికిత్స అందడం కష్టసాధ్యమవుతోంది. ఇక వైద్య ఆరోగ్యశాఖలో కొనసాగుతున్న డిప్యూటేషన్ వ్యవస్థపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అవసరమైన గ్రామీణ ప్రాంతాల నుంచి సిబ్బందిని పట్టణ ప్రాంతాలకు తరలించడం, ప్రభావశీలుల ఒత్తిళ్లతో అనవసర బదిలీలు జరగడం వల్ల గ్రామీణ కేంద్రాలు ఖాళీ అవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ డిప్యూటేషన్ల వల్ల ఇప్పటికే ఉన్న సిబ్బంది కొరత మరింత తీవ్రతరం అవుతోంది. మరోవైపు ఔషధాల కొరత, ల్యాబ్ పరీక్షల సదుపాయాల లేమి, పాతబడిన భవనాలు, సరైన మౌలిక వసతుల లేకపోవడం వంటి సమస్యలు కూడా ఆరోగ్య కేంద్రాలను వేధిస్తున్నాయి. కొన్ని చోట్ల 24 గంటల సేవలు అందాల్సిన కేంద్రాలు సాయంత్రానికే మూతపడుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో గ్రామీణ ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై వేల రూపాయల భారం పడుతోంది. గర్భిణీలు, వృద్ధులు, చిన్నారులు సరైన వైద్యం కోసం జిల్లా కేంద్రం లేదా హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది.

**568 పోస్టుల్లో.., 268 ఖాళీలే..**

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 17 మండలాల్లో కొనసాగుతున్న వైద్య శాఖలో 568 మంది సిబ్బంది విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం కేవలం 300 మంది సిబ్బంది మాత్రమే విధులు నిర్వహిస్తుండడంతో మరో 268 పోస్టులు ఏళ్ల తరబడి నుంచి ఖాళీగా కూర్చులే దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పర్యవేక్షణలో 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఒకటి, బస్తి దవాఖానలు 4 ,టీచింగ్ ఆస్పత్రులు 2, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు 3, డయాలసిస్ సెంటర్లో మూడు, ఆయుష్ డిస్పెన్సరీలు 23 చొప్పున కొనసాగుతున్నాయి. ఇది ఇలా ఉండగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారుగా 27 రకాల విధులు నిర్వహించే సిబ్బందిని భర్తీ చేయాల్సి ఉంది. కాగా జిల్లాకే మారుమూల ప్రాంతమైన గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 మంది విధులు నిర్వహించాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేవలం నలుగురు సిబ్బందితోనే ఏళ్ల తరబడి నుంచి కొనసాగించాల్సిన దుస్థితి నెలకొన్నది.

అది కూడా వైద్యాధికారి ఒకరు, స్టాఫ్ నర్స్, సిహెచ్ఓ, ఎంపిహెచ్ఎస్( ఫిమేల్) లు మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్, ఏపీఎం ఓ,పి హెచ్ఎన్ (మేల్), ఎంపీహెచ్ఏ( మేల్ )పోస్టులు ఐదింటికి ఐదు, ఎంపీహెచ్ఏ (ఫిమేల్) 7 పోస్టులకు గాను ఏడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఔట్సోర్సింగ్ సిబ్బంది కీలకమైన వైద్య సేవలు అందించాల్సి వస్తుంది . జిల్లాలోని ఆత్మకూరు ( ఎం )ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 25 పోస్టులుగాను ఏడుగురు సిబ్బందితో, మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 25 మంది సిబ్బందికి గాను కేవలం 13 మందితో, అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 18 మంది సిబ్బందికి గాను కేవలం ఏడుగురు సిబ్బందితోనే కొనసాగుతున్నాయి. ఇదే పరిస్థితి రామన్నపేట ,రాజాపేట, ఆలేరు ,బొమ్మలరామారం, వలిగొండ మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నెలకొన్నది. సిఫారసులతో నచ్చిన ప్రాంతాల్లో డిప్యూటేషన్లు..జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే కొంతమంది సిబ్బంది తమ పలుకుబడిని ఉపయోగించుకొని కోరుకున్న చోటుకు నిబంధనలకు విరుద్ధంగా జిల్లా పాలన అధికారి అనుమతులు లేకుండానే దొడ్డిదారిన అక్రమ డిప్యూటేషన్లలో కొనసాగుతున్నరన్న ఆరోపణలు బలంగావినిపిస్తున్నారు . ఏళ్ల తరబడి నుంచి వేర్వేరు జిల్లాల్లో డిప్యూటేషన్లపై కొంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తుండడంతో కొత్తగా బదిలీల్లో, పదోన్నతుల్లో సదరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు విధుల్లో చేరకుండా పోతుండడంతో ఏళ్ల తరబడి నుంచి సదరు పోస్టులు ఖాళీగానే ఏర్పడాల్సిన దుస్థితి నెలకొన్నది.

**కలెక్టర్ దృష్టి , చర్యలు ఎప్పుడు?..**

ఏళ్ల తరబడి కొనసాగుతున్న డిప్యూటేషన్లపై జిల్లాకలెక్టర్ దృష్టి సారించినట్లు సమాచారం. ఖాళీపోస్టుల భర్తీ, గ్రామీణ ప్రాంతాల్లో సిబ్బంది స్థిరనియామకం, అక్రమ డిప్యూటేషన్లపై కఠిన చర్యలుతీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే జిల్లా గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ పూర్తిగాకుప్పకూలే ప్రమాదం ఉందని వైద్య నిపుణులుహెచ్చరిస్తున్నారు.

## ప్రపంచానికి తొలి ఉషస్సు

### మొదటి పేజీ తరువాయి..

పంచాంగ శ్రవణం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తమ ఆదాయం, ఖర్చులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం వర్షాల పరిస్థితి, వ్యాపారం, పంటల దిగుబడి, విద్యారంగం పరిస్థితి తదితర అంశాలను పంచాంగ శ్రవణంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వివరించారు. శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయ స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శివాలయాలు, శ్రీ వెంకటేశ్వర స్వామి తదితర దేవాలయాలలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. రాశి ఫలాలు, ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. వ్యాపారస్తులంతా నూతన దస్త్రాలను ప్రారంభించారు. పలువురు నూతన వాహనాలను కొనుగోలు చేసుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. కొత్త ఆశలు, ఆశయాలతో శ్రీ పరాభవ నామ సంవత్సరంలోకి ప్రజలు అడుగు పెట్టారు. అన్ని శుభాలు కలగాలని, అనుకున్న లక్ష్యాలు నెరవేరాలని కోరుకున్నారు. వ్యవసాయ పరంగా పంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు మంచిగా కురవాలని కోరుకున్నారు. కొత్త వస్త్రాలను ధరించారు. నూతన తెలుగు సంవత్సరంలో అన్నింటినీ సమానంగా తీసుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. పలువురు సర్పంచులు, మున్సిపల్ చైర్ పర్సన్స్, కౌన్సిలర్స్, శాసనసభ్యులు, మంత్రులు, వార్డు సభ్యులు, నాయకులు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచానికి తొలి ఉషస్సు ఉగాది అని అన్నారు. ప్రతి ఒక్కరూ గొప్ప లక్ష్యాలతో ముందుకు సాగాలని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

## ఆలయంలో విశేష కళ్యాణోత్సవం

### మొదటి పేజీ తరువాయి..

మూర్తులను దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. అలాగే విష్ణు పుష్కరిణి లో భక్తులు పుణ్యస్నా లను ఆచరించారు. ఈ ఉగాది పర్వదినం పురస్కరించుకొని స్వామి అమ్మ వారం దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, కాండూరి వెంకటాచార్యులు, సురేంద్ర చార్యులు, ఉప ప్రధానార్చకులు శ్రీధరాచార్యులు, ముఖ్య అర్చకులు కిరణ్ కుమార్ ఆచార్యులు, నరేష్ కుమార్ ఆచార్యులు, గట్టు వెంకటాచార్యులు, ఆలయ అధికారులు సీతారామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ పానీయాలు మానేద్దాం.. సహజ పానీయాలు సేవిద్దాం

### మొదటి పేజీ తరువాయి..

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ.. ప్రకృతిలో సహజంగా దొరికే పానీయాలను తాగాలని కృత్రిమంగా తయారై పానీయాల వల్ల ఆరోగ్యం చెడి పోతుందని తెలుపుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కృత్రిమ పానీయాలు మానేద్దాం సహజ పానీయాలు సేవిద్దాం అనే నినాదంతో ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాన్ని చేపట్టిన టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీని అభినందించారు. నల్లగొండ కార్పొరేషన్ మొదటి మేయర్ శ్రీమతి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది యొక్క విశిష్టతను కాలంలో వచ్చే మార్పులు కనుగుణంగా మన శరీరానికి సరైన పోషకాలు ఇచ్చేటటువంటి సహజ పానీయాలను తాగాలనే మోటీవ్ ఇలాంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఆ రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. టీఎస్ యుటిఎఫ్ అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహలో భాగంగా సమాజంలో కృత్రిమ పానీయాల వల్ల జరిగేటటువంటి అనర్థాలను ప్రజలకు వివరించి సహజ పానీయాలను సేవించడం ద్వారా జరిగే లాభాలను ప్రజలకు వివరించడం మా సంఘ బాధ్యత అని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ.. యువత ఈనాడు శీతల పానీయాలను విచ్చలవిడిగా తాగుతూ తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని అందుకే గత కొన్ని సంవత్సరాలుగా నల్లగొండ జిల్లా కమిటీ జన విజ్ఞాన వేదిక కలిసి ప్రతి ఉగాది రోజున షడ్రుచులు కలిగినటువంటి ఉగాది పచ్చడిని పంపిణీ చేస్తూ శీతల పానీయాలతో జరిగేటటువంటి అనర్థాల పట్ల అవగాహన కల్పిస్తూ హక్కులతో పాటు బాధ్యతగా సమాజంలో కృత్రిమ పానీయాల వల్ల జరిగే అనర్థాలు తగ్గించడానికి తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉగాది పచ్చడి వితరణ కేంద్రాన్ని సందర్శించినటువంటి డిఎస్పి శివ రాంరెడ్డి మాట్లాడుతూ.. సామాజిక స్పృహ కలిగిన టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంగం సహజ పానీయాల వల్ల కలిగే ఎటువంటి లాభాలను సమాజానికి తెలపడం ఎంతో మంచి పరిణామం అని అందరూ ఈ వేసవిలో కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మకాయ రసం, చెరుకు రసం వంటి సహజపానియాలే తాగాలని అన్నారు. మాజీ నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గురువారం నుండి తెలుగువారికి నూతన సంవత్సరం ప్రారంభం అవుతుందని పంచాంగం పఠనం చేసి రాబోయే సంవత్సర కాలంలో రాశులు, నక్షత్రాలు, కాలాల గురించి ఎలా ఉంటుందో తెలుసుకోవడం జరుగుతుందని ఇది హిందువులకు గొప్ప పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి రమణారెడ్డి, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, మురలయ్య, నలపరాజు వెంకన్న, కొమర్రాజు సైదులు, మధుసూదన్, జన విజ్ఞాన వేదిక బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి, సమతా కన్వీనర్ విమల, సంతోష్, టాప్రా జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, రవీందర్, రమణ మరియు వివిధ మండలాల బాధ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక్కొక్కరి దగ్గర రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు వసూళ్లు..!!

### 54.13 లక్షలు కట్టి మోసపోయిన 38 మంది

### బాధితులు టౌన్ ఏసీపీని కలసి ఫిర్యాదు..

**ఖమ్మం క్రైం,ప్రభాతవార్త,మార్చి 19**

ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలో ఉన్న భూదాన్ భూములు, ప్రభుత్వ భూముల అక్రమార్కుల చేతుల్లో మోసపోయిన బాధితులు గురువారం ఖమ్మం టౌన్ ఏసిపి కార్యాలయంలో ఏసీపీ రమణమూర్తి ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ వారితో మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలోని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ తో పాటుగా, వివిధ పోలీస్ స్టేషన్ల లో భూదాన్

భూములు పేరుతో మోసపోయిన బాధితులు నుంచి ఫిర్యాదులు అందినట్టు తెలిపారు. అక్రమార్కులు బాధితుల దగ్గర ఒక్కొక్కరి నుంచి రూ.50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు వసూళ్లకు పాల్పడినట్టు, అలా 38 మందిని మోసం చేసి రూ. 54.13 లక్షలు వసూళ్ళు చేశారన్నారు. బాధితులందరూ " పోలబోయిన ముత్తయ్య" కు సంబధిత నగదును చెల్లించినట్టు ఆయన తెలిపారు. వారు నగదు చెల్లింపుల సమయంలో ముత్తయ్య ఇచ్చిన రసీదుల నకలను పోలీసు వారికి ఇచ్చి, అట్టి వ్యక్తి చేతిలో మోసపోయినట్టు దరఖాస్తు ఇచ్చినట్టు ఆయన తెలిపారు. అట్టి దరఖాస్తు విచారణలో భాగంగా పోలీసు వారు రసీదులను పరిశీలించగా అవి భూదాన్ వినోభాబవే వెల్ఫేర్ సొసైటీ పేరుతో, గీ.ది.ది.ళీ.। ( లీలి) పార్టీ , పి.అరవింద్ పేరుతో ప్రింట్ చేయబడి ఉన్నట్టు పేర్కొన్నారు. అయితే ఆ రసీదులు పోలబోయిన ముత్తయ్య దురుద్దేశం తో అమాయక ప్రజల ను మోసం చేయాలని భావించి అట్టి రసీదులు ఇచ్చినట్టు తేలిందని ఏసిపి తెలిపారు. కాగా ఇప్పటికే భూదాన్ కేసుల్లో ముద్దాయిగా ఉన్న పోలబోయిన ముత్తయ్య ను జ్యుడీషియల్ రిమాండ్ కు పంపినట్టు ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కేసు లోతైన విచారణ కోసం ముద్దాయిని ఖానాపురం పోలీస్ వారు ముద్దాయిని పోలీస్ కస్టడీ కి కోరినట్టు తెలిపారు. సదరు విచారణలో మరికొన్ని నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

## నూతన ఉత్సాహంతో, సరికొత్త లక్ష్యాల దిశగా అడుగులు వేద్దాం

### పరాభవ నామ సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సరికొత్త ప్రభావాన్ని చూపాలి

### షడ్రుచుల సమ్మేళనంలా జీవితంలోని కష్టసుఖాలను ధైర్యంగా స్వీకరించాలి

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, మార్చి 19 ప్రభాతవార్త:**

పరాభవ నామ సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సరికొత్త ప్రభావాన్ని చూపిస్తూ, అందరి ఇళ్లు వెలుగులతో నిండాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని గురువారం ఆయన నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాలను సందర్శించి, ప్రజలతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వసంత కాలం రాకతో ప్రకృతి ఎలాగైతే కొత్త చిగురు తొడుగుతుందో, ఈ నూతన సంవత్సరం కూడా ప్రజలందరి జీవితాల్లో సరికొత్త ఆశలను, ఆశయాలను చిగురింపజేయాలని ఆకాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి మనకు జీవితంలోని సుఖదుఃఖాలను, లాభనష్టాలను సమానంగా స్వీకరించాలనే గొప్ప సందేశాన్ని ఇస్తుందని వివరించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, పచ్చని పంటలతో అన్నదాతల ఇళ్లు కళకళలాడాలని, రాష్ట్రం ఆర్థికంగా సుభిక్షంగా ఉండాలని. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా, సామాజిక ఐక్యతను కాపాడుకుంటూ ముందుకు సాగడమే మన ప్రధాన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, అందరి ఇళ్లలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు నిండాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే కూనంనేని పేర్కొన్నారు.

# ఘనంగా ఉగాది పండుగ ఉత్సవాలు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చ్ 19**

మండలంలోని పలు దేవాలయాల్లో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడగా, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించి దేవతలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, నార్కెట్‌పల్లి శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో గుండెపూడి జానకిరామ శర్మ, ఎల్లారెడ్డిగూడెం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శంకర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో చెర్వుగట్టు సర్పంచ్ నేతకానీ కృష్ణ, ఆలయ కార్య నిర్వహణ అధికారి మోహన్ బాబు, నార్కెట్‌పల్లి సర్పంచ్ జెరిపోతుల భరత్ కుమార్, ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్, పాలకవర్గం సభ్యులు, వైరల్లారెడ్డిగూడెం



సర్పంచ్ ఎల్లేందుల లింగస్వామి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో భాగమయ్యారు. సాయంత్రం నిర్వహించిన పంచాంగ శ్రవణం కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. అర్చకులు కొత్త సంవత్సర ఫలితాలు, గ్రహగతులు, రాశి ఫలాలను విశదీకరించి భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనం సభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక కవులను ఘనంగా సన్మానించి, వారి సాహిత్య సేవలను అభినందించారు. కవులు



ఉగాది పండుగ ప్రాముఖ్యత, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలపై తమ కవితలతో సభను మంత్ర ముగ్ధులను చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. మొత్తం మీద మండలంలో ఉగాది వేడుకలు ఆధ్యాత్మికత, సాంప్రదాయం, సాంస్కృతిక విలువల సమ్మేళనంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పుర ప్రముఖులు స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్..



**.. రాజాపేట, మార్చి 19 ప్రభాతవార్త**

రాజపేట మండలం చల్లూరు రెవెన్యూ పరిధిలోని వాగు నుండి గురువారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్సై లింగారెడ్డి సీజ్ చేసి కేసు నమోదు చేశారు. తహసిల్దార్ వల్లపు ప్రదీప్ సమాచారం మేరకు ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ లు టిఎస్ 30 ఎల్ 40 16, టిజి 30 బి 16 22, లని అదుపులోకి తీసుకున్నారు. ఇసుకను తరలిస్తున్న వాడి అనిల్ గుంటి కిష్టయ్య లపై కేసు నమోదు చేసినట్లు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు



ఎస్సై చెప్పారు. కాగా ఉగాది పండుగ సెలవు రోజు ఉన్నప్పటికీ తహసిల్దార్ వల్లపు ప్రదీప్ విధులు నిర్వర్తించడం అభినందనీయమని రైతులు మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు. అతి తక్కువ కాలంలో తాహసిల్దార్ వల్లపు ప్రదీప్ నేతృత్వంలో పూర్తి స్థాయిలో అక్రమ ఇసుక రవాణా కట్టడిలోకి వచ్చిందని, వత్తిళ్లకు తలొగ్గకుండా అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం సంతోషకరమని అంటున్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**రాజాపేట, మార్చి 19 ప్రభాతవార్త**

రాజాపేట మండల కేంద్రంలో జైశ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా గురువారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోయ మధు, ఉపసర్పంచ్ నిమిల కేదారి గౌడ్, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, వార్డు సభ్యులు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు...

## చెరువుగట్టులో ఘనంగా అమావాస్య జాతర

### అశేషంగా తరలివచ్చిన భక్త జనాలు





**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 19**

చెరువుగట్టులోని శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి నెల అమావాస్య రోజు జాతర నిర్వహించడం ఈ ఆలయ సాంప్రదాయంగా కొనసాగుతోంది. అమావాస్యను పురస్కరించుకుని ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని





తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. సాయంత్రం లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని పుష్పాలతో స్వామివారిని అర్చించారు. రాత్రి భజన కార్యక్రమాలు, జాగరణ నిర్వహించగా భక్తులు భక్తి గీతాలతో ఆలయాన్ని మార్మోగించారు. అనేక మంది భక్తులు ఆలయ ప్రాంగణంలోనే రాత్రి బస చేసి తమ భక్తిని చాటుకున్నారు.

## నేరాలు-దారుణాలు

### పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**అనంతగిరి మార్చి 19 ప్రభాత వార్త:**



మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని లక్కవరం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాదాసు సాయి ప్రవీణ్ గత కొద్ది రోజులుగా పనిచేయకుండా తిరుగుతుండడంతో భార్య తన ప్రవర్తన మార్చుకోవాలని సూచించింది కాగా క్షణికావేశంలో మనస్థాపనకు గురైన సాయి ప్రవీణ్ ఈనెల 13న రాత్రి 8 గంటల సమయంలో ఇంట్లో పొలానికి కొట్టగా మిగిలిన గడ్డి మందును ఊరు శివారులోనే చెరువు వద్దకు వెళ్లి సేవించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సాయి ప్రవీణ్ పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతున్న మృతుడు సాయి ప్రవీణ్ బుధవారం చనిపోయినట్లు ఎస్సై కుమార్ చెప్పారు. మృతునికి భార్య 17 నెలలు బాబు ఉన్నాడు. మృతుడు బావ సోమపొంగి ఉపేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## చెర్వుగట్టులో గిరిప్రదక్షిణ కార్యక్రమం




**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 19**

అమావాస్య మరియు ఉగాది పర్వదినాలను పురస్కరించుకుని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో చెర్వుగట్టులోని శ్రీ శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించగా, భక్తులు కూడా అందులో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో విశ్వహిందూ పరిషత్ నల్లగొండ జిల్లా ప్రతినిధులు కీలక పాత్ర పోషించారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు, హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. వీహెచ్‌పీ నల్లగొండ జిల్లా ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ ఉంధ్యాల ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఉగాది మరియు అమావాస్య సందర్భంగా నిర్వహించిన ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమం భక్తి వాతావరణంలో విజయవంతంగా కొనసాగింది. వి హెచ్ పి ఆధ్వర్యంలో ప్రతినెలా అమావాస్య రోజు చెరువుగట్టులో గిరిప్రదక్షిణ నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## రంజాన్ తోఫా అందజేత

**తుర్కపల్లి ,మార్చి 19 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ముస్లిం సోదరులకు గ్రామ సర్పంచ్ బొత్త రాములు రంజాన్ తోఫా కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి బాలరాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ వార్డు సభ్యులు సాగర్ల ఎల్లేష్ ,జల్ల గణేష్, మాడిశెట్టి మహేందర్, కలకుంట్ల సత్యనారాయణ ,ఉప్పర శ్రీకాంత్, రాయనబోయిన చందు, సీనియర్ నాయకులు చాప కిష్టయ్య, ఆవుల అశోక్, సాగర్ల బాలరాజు, శాగ బాలరాజు, ఆలేటి శ్రీశైలం, ఆవుల కృష్ణమూర్తి ,బర్ల అశోక్ రుద్దూరు పాండు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిస్తాం

నల్గొండ టౌన్ మార్చి 19, ప్రభాతవార్త:

మల్లు స్వరాజ్యం 4వ వర్ధంతి సందర్భంగా గురువారం నల్లగొండ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో వర్ధంతి.తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శమని వారి ఆశయాలు కొనసాగిస్తామని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో గురువారం నల్గొండ పట్టణంలోని విద్యానగర్ లో నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ.. ఆనాడు దున్నేవాడికే భూమి కావాలని వెట్టి చాకిరి విముక్తి కావాలని మహిళలపై జరుగుతున్న అకృత్యాల వ్యతిరేకంగా నిలబడి తుపాకీ బట్టి పోరాడిన మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని అన్నారు. భూమి భుక్తి విముక్తి పోరాటాలు ద్వారానే నిజాం నిరంకుశ జాగీర్ దేశముకుల పాలన అంతమైందని అన్నారు. మల్లు స్వరాజ్యం తన పదకొండవ ఏట నుండి ప్రజా ఉద్యమాలలో పాల్గొని తుంగతుర్తి కి రెండు



సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై తన జీవితాంతం ప్రజల కోసం పోరాడిందని అన్నారు. నేటి పాలకులు మద్యం మత్తు పదార్థాలు నియంత్రించడంలో ఘోరంగా విఫలం చెందుతున్నాయని అన్నారు. ప్రజలు విద్యా వైద్యం ఉపాధి కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కాలనీవాసులు బి. ఇందిరా, సంధ్య. పి పద్మావతి, గోవిందమ్మ, ఎం ప్రశాంతి, యాదమ్మ, నవీన, జమున ,రజిత, రేణుక, పద్మ, రజిని, తులసి, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.




## గెరిల్లా యోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతి

జాజిరెడ్డిగూడెం మార్చి 19 (ప్రభాతవార్త):



భూమికోసం, భుక్తికోసం, పేద ప్రజల విముక్తికోసం తన సొంత జీవితాన్ని అంకితం చేసిన గెరిల్లా యోధురాలు, స్వాతంత్ర్య సమరయోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వజ్జే శ్రీనివాస్ మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం జీవితం ప్రజా పోరాటాలకు మార్గదర్శకమని అన్నారు. ఆమె ధైర్యసాహసాలు, త్యాగస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు.ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం జీవితమే ఒక స్ఫూర్తిదాయక పోరాట చరిత్ర అని తెలిపారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి పేదల కోసం ఆయుధం ఎత్తిన ఆమె త్యాగం చిరస్మరణీయమని అన్నారు. భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి పేదలకు భూములు పంచిపెట్టడం, కూలీల హక్కుల కోసం ఉద్యమాలు చేయడం వంటి సేవలు అమూల్యమని పేర్కొన్నారు.చిన్ననాటి నుంచే అన్యాయంపై తిరుగుబాటు చేసి తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన స్వరాజ్యం, తరువాత ప్రజాప్రతినిధిగా అసెంబ్లీలో కూడా ప్రజల సమస్యలపై గళమెత్తిన నాయకురాలిగా నిలిచారని గుర్తుచేశారు. మహిళల హక్కులు, భూమి పంపిణీ, మద్యనిషేధం వంటి అనేక అంశాలపై ఆమె చేసిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఎల్లమ్మకు బోనాల నివేదనలు.

. వరాలు ఇచ్చే దేవతకు నీరాజనాలు...

. ఎర్రమ్మ తల్లి ఉత్సవాలు...

. ఆత్మకూర్, ప్రభాత వార్త మార్చి 19

భక్తిశ్రద్ధలతో కోరి కొలిచే భక్తులకు కొంగుబంగారమైన రేణుక ఎల్లమ్మ దేవతకు మహిళలు బోనాల మొక్కులు చెల్లించుకుని మనసారా వేడుకుంటారు. మంగళవారం ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామంలో కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మ దేవత ఉత్సవాలలో రెండవ రోజు ప్రతి ఇంటి ఇంటి నుంచి మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి బోనాలు తయారు చేసుకుని పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ, కుడుక, పోక ఖర్జూర పండ్లు, బెల్లం శాఖ పట్టుకొని కుటుంబాల సమేతంగా డబ్బు చెప్పులు, మేళ తాళాలు, శివసతుల పూనకాలతో వెళుతున్న మహిళలకు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నీళ్లు ఆరగించి మనసారా వేడుకుంటున్నారు. గ్రామం నుంచి దేవాలయం వరకు దారి పొడుగునా కొబ్బరికాయలు కొడుతూ బోనాలకు హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతున్నారు. రాత్రి వరకు దేవాలయం చేరుకొని విశేష పూజలను పంబాల పూజారులు నిర్వహించి రేణుక ఎల్లమ్మ దేవతకు మొక్కులు మహిళలు చెల్లించుకుంటారు. భక్తులను చల్లంగా చూస్తే చల్లని తల్లి రేణుక ఎల్లమ్మ అనుగ్రహం కలగాలని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో విశేష పూజలను నిర్వహిస్తారు సాయంత్రం నుండి తెల్లవారు జాము వరకు నిర్వహించే పూజలో పాల్గొని భక్తులు తన్మయం చెందుతారు. అమ్మ ఆశీస్సులు ఉంటే విజయం మాదేనని భక్తుల ప్రగాఢ విశ్వాసం ఈ ఉత్సవాలకు నీరుకుళ్ల గ్రామానికి చెందిన భక్తులే కాకుండా మండలం జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహిస్తుంటారు. గురువారం రోజున ఎర్రమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్, పైడిపెల్లి సాంబయ్య గౌడ్, గోడిశా ల మధు గౌడ్, పెరుమాండ్ల మహేందర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

ఐనవోలు,ప్రభాతవార్త

చెరువులో జారి పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన హ నుమకొండ జిల్లా ఐనవోలు మండలం ముల కలగూడెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది.ఎస్సై పస్తం శ్రీ నివాస్ తెలిపిన వివరాల ప్ర కారం ములకలగూడెం గ్రామా నికి చెందిన జక్కుల రాజు(42 )అనే వ్యక్తి గురువారం తన గొ ర్రెలను కడిగేందుకు చెరువు వద్దకు వెళ్లాడు.ఈ క్రమంలో ప్ర మాదవశాత్తు కాలు జారి చె రువులో పడి అక్కడికక్కడే మృతి చెందాడు.ఇది గమనిం చిన తోటి సహచరులు కుటుం బ సభ్యులకు సమాచారం అం దించారు.గ్రామస్తులు,పోలీసు లు మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం వరం గల్ ఎంజీఎం ఆసుపత్రికి తర లించారు.మృతుడి భార్య జ క్కుల రేణుక ఇచ్చిన దరఖా స్తు పై కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తె లిపారు.మృతుడికి ఒక కూతు రు,ఇద్దరు కుమారులు కలరు.

## పేదల సొంతయింటి కళ సాకారమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త

పేద ప్రజల సొంతయింటి కలను సాకారం చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. గురువారం ఉగాది పండుగ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు లబ్ధిదారులు నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభం చేసిన ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర సంవత్సరాలలో నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించినట్లు పేర్కొన్నారు. త్వరలో పట్టణ ప్రాంత పేదలు మరో 2500 ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదపేదలకు సంక్షేమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.నాయకులు, కాపాల్గొన్నారు..

## ఘనంగా పరాభవ నామ ఉగాది వేడుకలు

( పరకాల ప్రభాతవార్త )



ఆలయాల్లో ప్రత్యేక పూజలుపంచాంగ శ్రవణాలుపాల్గొన్న భక్తులు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పరాభవ నామ సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని వేద పండితులు పంచాం గం పఠించి, రాశుల ఫలితాలు వివరించారు. పట్టణంలోని అన్ని దేవాలయాల్లో, కాలనీల్లో పంచాంగ శ్రవణాన్ని పఠించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. దేవాలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు అర్చనలు, అభిషేకాలు, సహస్రనామ మార్చన, హోమాల వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించగా, ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి.రైతులు, కుటుంబంలోని మహిళలతో కలిసి నాగలికి, కాడెద్దుకు ప్రత్యేక పూజలు చేశారు. తమ పొలాల్లో దుక్కి దున్ని, పశువుల గెత్తం చల్లారు. అక్కడి నుంచి వచ్చిన తరువాత గోమాతలకు పూజలు చేసి... ఆలయాలకు వెళ్లారు. అనంతరం ఇంటి ఆడపడుచులు, అల్లుళ్లు, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి విందు భోజనాలు చేశారు. పొలాలు దున్న డానికి, నాటుబళ్లు లాగడానికి గతంలో ఉన్న మాదిరిగా ఇప్పుడు పశువులు పెద్దగా కని పించడం లేదు. ట్రాక్టర్ల ద్వారానే దుక్కిదున్ను తున్నారు. ఏరువాక ముహూర్తం కోసం తయారు చేయించిన నాగలికి పసుపు, కుంకుమ బొట్లు పెట్టి, మామిడి తోరణాలు కట్టి పూజలు చే యడం విశేషం. ఉగాది పర్వదినాన పండితు లు నిర్ణయించిన ఏరువాక ముహూర్తాన్నే తామంతా ఉగాదిగా పరిగణిస్తామని స్థానికులు చెబుతున్నారు. పూర్వీకుల నుంచీ ఇదే ఆచారం కొనసాగుతోందని అంటున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



ప్రభాత వార్త కోనరావుపేట

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తాసిల్దార్ వరలక్ష్మి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని మోడల్ బాలికల వసతిగృహాన్ని ఆమె సందర్శించి విద్యార్థుల భోజన వసతులపై సమక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పోష్టిక ఆహారాన్ని అందిస్తుందని విద్యార్థులు కు వసతి గృహ నిర్వాహకులు నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు ఆమె వెంట ఆర్ఐ ప్రవీణ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.

శాయంపేట, మార్చి 19 (ప్రభాతవార్త):

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల పరిసరాల్లో సిగరెట్ విక్రయాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తీవ్ర చర్యలు తప్పవని శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. రంజిత్ రావు హెచ్చరించారు. గురువారం ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం... పత్తిపాక గ్రామంలో నమ్మదగిన సమాచారం ఆధారంగా సుధాకర్, అన్నపూర్ణ కిరాణా దుకాణాల్లో తనిఖీలు చేపట్టగా, పాఠశాల నుండి 100 మీటర్ల పరిధిలో సిగరెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. దుకాణాల్లో ఉన్న సిగరెట్ బాక్సులను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.ప్రభుత్వ పాఠశాలల సమీపంలో సిగరెట్ విక్రయం నిషేధమని, ఇలాంటి ఉల్లంఘనలు పునరావృతమైతే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## పొగాకు రహిత ప్రాంతాలుగా విద్యాసంస్థలు

కాజీపేట్,మండల్(ప్రభాతవార్త)మార్చి19

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఉత్తర్వుల ప్రకారం సిగరెట్లు,ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం(సిఓటిపిఎ),2003లోని సెక్షన్ 6(బి)ప్రకారం, ఏదైనా విద్యా సంస్థకు 100 గజాల(91 మీటర్ల) పరిధిలో సిగరెట్లు అన్ని ఇతర పొగాకు ఉత్పత్తుల అమ్మకం నిషేధించబడింది. ఈ చట్టం విద్యార్థులను పొగాకు వినియోగం నుండి రక్షించడమే లక్ష్యంగా పెట్టుకుంది. పాఠశాలల సమీపంలో తప్పనిసరిగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని నిర్దేశించింది.మడికొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్, సిబ్బందితో కలిసి మడికొండ పరిధిలో ఆరు కేసులు నమోదు చేశారు.పొగాకు వాడకాన్ని తొలగించడం, ఆరోగ్యకరమైన యువతను తయారు చేయడం ఈ చర్యల యొక్క ముఖ్య ఉద్దేశ్యం,అన్నారు.

# ఘనంగా పరాభవ తెలుగు సంవత్సర ఉగాది వేడుకలు



చౌటుప్పల్, మార్చి 19 ప్రభాతవార్త

పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా చౌటుప్పల్ మండల వ్యాప్తంగా వేడుకలను ఘనంగా ఊహించుకున్నారు. చౌటుప్పల్ లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం యందు పంచాంగ శ్రవణం కార్యక్రమం, భక్తులకు ఉగాది పచ్చడి భక్షాల వితరణ కార్యక్రమాన్ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల పురపాలక చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొని ఉగాది పచ్చడి వితరణ నిర్వహించారు. వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది కిషోర్ శర్మలు పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 12 ఫలితాలు, దేశ, రాష్ట్ర పరిస్థితులను ఈ సంవత్సరం పంచాంగం ప్రకారం జరిగే మంచి, చెడులను కూలం కుషంగా వివరించారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడతాయని, దేశంలోని రైతులు వృద్ధి సాధిస్తారని తెలియజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో జరిగి నఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేష్



వర్కల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, చౌటుప్పల్ పురపాలక కౌన్సిలర్లు బత్తుల వాణి విప్లవ గౌడ్, దేప రమ్య రాజు, ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్, చింతల ఉమామహేశ్వరి సాయిలు, బత్తుల జయలక్ష్మి దాసు గౌడ్, నాయకులు మంచికంటి భాస్కర్ గుప్తా, బుడిగే బాలకృష్ణ గౌడ్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ఉడుగు మల్లేష్ గౌడ్, చింతల తిరుమలరెడ్డి, బొబ్బిళ్ళ రాజేందర్, చెరుకు లింగస్వామి గౌడ్, గోశిక రవి, పస్తం గంగ రాములు, చెవ్వగొని వెంకటేష్ గౌడ్, జక్కర్తి శేఖర్, పెద్దగోని రమేష్ గౌడ్, ముద్దం సత్తయ్య గౌడ, కర్నాటి శ్యామ్, ఉప్పల కృష్ణ గుప్తా, సంగమేశ్వర్, రాజేష్ గౌడ్, ఒరగంటి మహేందర్ గౌడ్, మునుకుంట్ల జంగయ్య గౌడ్, వీరమల్ల యాదయ్య గౌడ్, ఆంజనేయ చారి తదితరులు పాల్గొన్నారు. అదే విదంగా వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. వేడుకల్లో హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి సురకంటి శేషాద్రిని రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పావని వైస్ చైర్మన్ వినయ్ కుమార్,13 వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ గౌడ్, ఆలయ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. లకారంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో, హనుమాన్ నగర్ లోని హనుమాన్ దేవాలయంలో, లింగోజిగూడెంలోని శ్రీ శివ మహాదేవ స్వామి దేవాలయంలో, చౌటుప్పల్ పట్టణంలోని 14వ వార్డులోని కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా వేడుకల్లో ఆయా దేవాలయాల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, గ్రామాల ప్రజలు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా బెజ్జం సాయి



మిర్యాలగూడ, మార్చి 19. ప్రభాతవార్త:.

ప్రభుత్వ పథకాలు కార్యక్రమాల అమలులో భాగంగా జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా దామరచర్ల మండలం దిలావర్పూర్ సర్పంచ్ బెజ్జం సైదులు (సాయి)ని ప్రతిపాదించారు. గురువారం ఈ మేరకు ఆయన స్థానికంగా మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా కలెక్టర్ కు నియామకానికి సంబంధించిన ఉత్తర్వుల ప్రతులను అందజేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ కమిటీలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన 8 మంది ఉన్నట్లు తెలిపారు.

# ప్రతి పేదవాడికి గూడు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా ప్రభాతవార్త మార్చి 19

ప్రతి నిరుపేదకు గూడు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రా రెడ్డి తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశాల సందర్భంగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని హాలియా మున్సిపాలిటీలో గురువారం నూతన గృహప్రవేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన రెండేళ్లలో రాష్ట్రంలో వేలాది మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి వసతి కల్పించిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా 45 ఇళ్లను గృహప్రవేశాలు చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ కౌన్సిలర్లు కుందూరు వెంకట్ రెడ్డి, చెరుపల్లి ముత్యాలు, నకరికంటి అన్నపూర్ణ సైదులు, దేపావత్ ప్రసాద్ నాయక్, గౌహర్ జబీన్ మాజహర్, ఎడవల్లి మేరీ రంజిత్, కడమంచి ప్రమీల శ్రీనివాస్, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, చిట్టిపోలు శ్రీదేవి కర్ణ సాగర్ మున్సిపల్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఉగాది వేళ ఇంటిపై ధ్వజారోహణం శుభసూచకం

చౌటుప్పల్, మార్చి 19 ప్రభాతవార్త

పురపాలక కేంద్రంలోని చిన్నకొండూరు రహదారి ముఖద్వారం వద్ద విశ్వహిందు పరిషత్, బజరంగ్ దళ్ మండల, పుర కమిటీ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ నూతన సంవత్సర ఉగాది పురస్కరించుకొని షడ్రుచుల సమ్మేళనంతో ఉగాది పచ్చడి,సికాషాయ ధ్వజాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ గోగు రవి మాట్లాడుతూ తీపి, చేదు, ఉప్పు, కారం, వగరు, పులుపుల మేళవింపు ఉగాది పచ్చడి రుతువుల మార్పుతో శరీరానికి శక్తి అవుతుందన్నారు. ఈ పచ్చడి సేవించడంతో



ఆరోగ్యకరంగా ఉంటామన్నారు. ఉగాది రోజున ఇంటిపై ధ్వజారోహణం చేయడం అత్యంత శుభ సూచకమన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ నగర కన్వీనర్ చింతల హేమంత్, గోపనగోని నరేష్, బిజెపి కౌన్సిలర్లు బుడ్డ సురేష్, వంగాల రమాకాంత్, చింతల శ్రీకాంత్, శ్రీకాంత్ నాయక్, చెరుకు చందు, నిఖిల్, రూత్విక్, సందీప్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పంచాంగ శ్రవణం

హాలియా ప్రభాతవార్త మార్చి 19



ఉగాది పండుగ సందర్భంగా గురువారం హాలియాలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో నూతన పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా స్వామివారి రాశి ఫలాలు గ్రామ రాశి ఫలాలతో పాటు గ్రామ పెద్దల రాశి ఫలాలను చదివి వినిపించారు. అనంతరం తెలుగు సంవత్సరంలో వివిధ గ్రహాల ప్రవేశాలు వాటి ఫలితాలపై విశ్లేషించారు. పంచాంగ శ్రవణాన్ని పురస్కరించుకొని భక్తులు ఆలయ ప్రాంగణానికి చేరుకొని తమ రాశి ఫలాలను విశ్లేషించుకున్నారు. కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు ఆలయ ప్రధాన అర్చకులు పిఠాపురం వెంకటాచార్యులు రమణ శర్మ పలువురు భక్తులు పాల్గొన్నారు.

# గురుకులంలో ఉడికి ఉడకని ఆహారం

తల్లిదండ్రుల ఆగ్రహంత్రాగడానికి బోర్ వాటర్ ఇస్తున్నారు అన్న విద్యార్థులు



మోత్కూర్ మార్చ్ 19 ప్రభాతవార్త:

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారం నాసిరకంగా ఉందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం వడ్డించిన అన్నం పూర్తిగా ఉడకకపోవడంతో తినలేకపోయామంటూ విద్యార్థులు తెలిపారు. తల్లిదండ్రులు కోపంతో వంట సిబ్బందిని నిలదీశారు. ప్రతిరోజూ ఇదే పరిస్థితి కొనసాగుతోందని విద్యార్థులు తల్లిదండ్రులకు చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి నాణ్యమైన బియ్యం సరఫరా కావడం లేదని, ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పి వంట ఏజెన్సీ బాధ్యత తప్పించుకునే ప్రయత్నం చేశారు. బియ్యం నాసిరకమైతే పిల్లలకు ఎందుకు వండి వడ్డిస్తున్నారు? అధికారులు ఎక్క?అంటూ తల్లిదండ్రులు ప్రశ్నించారు. విద్యార్థులకు గురుకులాల్లో కనీసం తినడానికి సరైన ఆహారం కూడా దొరకకపోవడం దారుణమని తల్లిదండ్రులు మండిపడ్డారు. ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అంటూ విమర్శించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటస్వామిని వివరణ కోరగా, ఈసారి వచ్చిన బియ్యం కొత్తవి కావడంతో అన్నం సరిగా కావడం లేదని అన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# గుండాలలో శివాజీ విగ్రహానికి నూతన కమిటి

గుండాల, మార్చి 19 ప్రభాతవా

రగుండాల మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, ఉపసర్పంచ్ ఆవుల సాయిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. విగ్రహ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి గ్రామానికి గౌరవప్రదమైన గుర్తింపును తీసుకురావాలని సభ్యులు పేర్కొన్నారు. ప్రజల సహకారంతో పనులను త్వరలోనే ప్రారంభించాలని నిర్ణయించారు. నూతన కమిటీలో అధ్యక్షుడిగా రొయ్యల ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా ఆవుల సాయి తేజను ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా సూదగాని హరికృష్ణ, వల్లాల రామ్మూర్తి, అనపర్తి ప్రమోష్, కోశాధికారిగా కొడపర్తి శేఖర్, సహాయ కార్యదర్శిగా శివకుమార్, ప్రచార కార్యదర్శులుగా పబ్బతి మధుసూదన్ రెడ్డి, శ్రీరాముల ఉదయ్ నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా దేవనబోయిన మల్లేష్, బంగా రోజు, సోమన్న, సూదగాని యాదగిరి, దేవనబోయిన కుమార్ ఎన్నికయ్యారు. సమావేశంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, యువకులు విగ్రహ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. త్వరలోనే నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు.



# కాంగ్రెస్‌పార్టీపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి

## మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**చండూరు,మార్చి19,ప్రభాతవార్త:**

వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవను కాంగ్రెస్‌పార్టీకి రుద్దుతున్న,కాంగ్రెస్ పార్టీకి సంబంధంలేని గొడవను,సంబంధం ఉన్నట్లు మాట్లాడుతున్న బిజెపి నాయకులను,ఖబర్దార్ అంటూ గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడారు.ఆయన కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆదివారం జరిగిన గొడవకు కాంగ్రెస్‌పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న తప్పుడుప్రచారాలు మానుకోవాలని అన్నారు. రిమాండ్‌కు పంపబడ్డ 16 మందిలో 12మంది బిఆర్ఎస్ నాయకులు ఉండగా కేవలం నలుగురు మాత్రమే కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారని అన్నారు.చండూరులో బిఆర్ఎస్,బిజెపి నాయకులకు అక్రమ పొత్తులు ఉండడంతో బిఆర్ఎస్‌ను నిందించకుండా కేవలం కావాలనే కాంగ్రెస్ పార్టీపైన బురద జల్లుతూ కాంగ్రెస్ గుండాలంటూ మాట్లాడుతున్నారన్నారు. కావాలనే కోమటిరెడ్డి బ్రదర్స్,కోడి బ్రదర్స్‌పైన నిందలు మోపుతూ ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



జరిగిన 12 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 1970 మందికి కంటి ఆపరేషన్ చేయించారని,అందులో 400 కుటుంబాలకుపైగా బిజెపి కుటుంబాలే ఉన్నాయన్నారు. బిజెపి నాయకులు కళ్ళుండి చూడలేని కబోదులు అన్నారు.డాక్టర్ జి.మనోహర్ రెడ్డి,నాగ వర్షిత్‌రెడ్డి కూడ వస్తే వారికి కూడా కంటి ఆపరేషన్ చేయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

చండూరులో ఉండే ప్రశాంత వాతావరణన్ని బిజెపి నాయకులు చెడగొడుతున్నారని బిజెపి నాయకులు రెచ్చగొడితే సహించేది లేదని అన్నారు.త్వరలోనే అన్ని పార్టీల నాయకులతో మాట్లాడి తిరిగి చండూరులో ప్రశాంత వాతావరణ నెలకొలుపుతామన్నారు.తను పోటీ చేసిన 06 వ వార్డులో బిజెపి,బీఆర్ఎస్ నాయకులు అక్రమ పొత్తు పెట్టుకుని బిజెపి బిఆర్ఎస్ నాయకులు నన్ను ఓడించాలని చూశారని తెలిపారు.ప్రజల దీవెనతో 485 ఓట్ల మెజార్టీతో గెలుపొందానని గుర్తు చేశారు.గొడవలు ఉన్న 12మంది బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిన వారని తెలిపారు.దీనికి సంబంధించిన ఫోటోలను కూడా సమావేశంలో చూపించారు.

డాక్టర్ జి.మనోహర్‌రెడ్డి నియోజకవర్గ బిజెపికి పట్టిన దరిద్రమని మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు విమర్శించారు.ఆయనకు ఎన్నికల్లో ఎన్ని ఓట్లు వచ్చాయో ఒకసారి గుర్తు తెచ్చుకోవాలన్నారు. బిజెపి నుంచి పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపు అంచులకు వచ్చారని గుర్తు చేశారు.గొడవకు కారణమైన దోటి కిరణ్ ఇసుక వ్యాపారి అని తుమ్మలపల్లి జాతరలో జరిగిన చిల్లర పంచాయతీని గొడవలు రాజకీయ వరకు తీసుకువచ్చి పార్టీలకు రుద్ధారని అన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి గొడవలో లేని వారిని కూడా రిమాండ్ పంపించారని తెలిపారు.ఎదుటి వర్గానికికూడా దెబ్బలు తగిలాయని,కానీ పోలీసులు వారి ఫిర్యాదును పట్టించుకోలేదన్నారు.దళితుడి పైన దాడి జరిగితే కనీసం పోలీసులు పిటిషన్ కూడా తీసుకోలేదు అన్నారు.ఇప్పటికైనా బాధితులకు న్యాయం జరగకపోతే అతి త్వరలోనే పట్టణ బంద్‌కు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ,మున్సిపల్ కౌన్సిలర్లు కటకం రమేష్, బుషిపాక వాసు,మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న,పున్న ధర్మేందర్,కల్లెట్ల మారయ్య, భీమనపల్లి శేఖర్.ఐతరాజు మల్లేష్,సంకోజు బ్రహ్మం,బొమ్మరబోయిన వెంకటేశం ఇరిగి వెంకటేశం,గజ్జల కృష్ణారెడ్డి,హైమద్,పందుల సత్యం,లతీఫ్ పాషా,ఖలీల్,జన్ను,వెంకన్న, దశరథ,నాగరాజు,రవి,బోడ వెంకటేశం,కారింగు రామ్మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

**తుర్కపల్లి ,మార్చి 19 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో సిసి రోడ్డు పనులను సర్పంచ్ దొనికెన రేణుక వెంకటేష్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఎన్ ఆర్ ఈజిఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నూకల శ్రీనివాస్ ,గ్రామ శాఖ అధ్యక్షులు వంగ నారాయణరెడ్డి మాజీ సర్పంచ్ వంగ రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, యూత్ అధ్యక్షుడు సాయి చారి వార్డు సభ్యులు స్వప్న సంపత్, నాంసాని నరేష్, నల్ల సుగుణ పోచయ్య, పిడుగు కరుణాకర్ ,వంగ కరుణాకర్ రెడ్డి, నాయకులు వంగ దయాకర్ రెడ్డి, జల్దారు



లక్ష్మణ్ ,జల్తారు శ్రీశైలం, పురుమాని సందీప్ ,జల్తారు మహేష్, బూసి మల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, తూటి లింగం, వట్టిపల్లి కృష్ణ పాల్గొన్నారు

## ఆలయంలో విశేష కళ్యాణోత్సవం

**యాదగిరిగుట్ట మార్చి 11 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారంవారం స్వామి అమ్మ వాళ్లకు ఉగాది నూతన పరాభవనామ సంవత్సరం పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు విశేష కళ్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు ఉదయం ఆల అర్చకులు పంచామృతాలతో అభిషేకించి పట్టువస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికలతో శుబాయమానంగా అలంకారం చేశారు. అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేక పీఠాన్ని అదృష్టం చేసి స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించే విధంగా ఆలయ సాంప్రదాయాలతో పూర్తి చేశారు. అలాగే ఆలయంలో స్వామి అమ్మ వాళ్లకు సువర్ణ పుష్పార్చనను నిర్వహించారు. అందంగా అలంకరించిన స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్థులను దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు.అలాగే విష్ణు పుష్కరిణి లో భక్తులు పుణ్యస్నా లను ఆచరించారు. ఈ ఉగాది పర్వదినం పురస్కరించుకొని స్వామి అమ్మ వారం దర్శించుకోవడానికి భక్తులు అధిక



సంఖ్యలో ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, కాండూరి వెంకటాచార్యులు,సురేంద్ర చార్యులు,ఉప ప్రధానార్చకులు శ్రీధరాచార్యులు,ముఖ్య అర్చకులు కిరణ్ కుమార్ ఆచార్యులు,నరేష్ కుమార్ ఆచార్యులు, గట్టు వెంకటాచార్యులు,ఆలయ అధికారులు సీతారామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా కిట్ అందజేత

**తుర్కపల్లి, మార్చి 19 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్టును గ్రామ సర్పంచ్ తునికి లక్ష్మీరాంరెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు రమేష్, వార్డు సభ్యులు మన్నే మహేష్ ,బరిగే నవీన్ ,ఆకుల రాజు బరిగే వీరయ్య , దండ్ల శీను, వల్లపు శీను, దేవి శేఖర్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు






## జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీ సభ్యురాలిగా అనిత సురేష్ నియామకం

**కొండమల్లేపల్లి,మార్చి19,ప్రభాతవార్త:**



నల్గొండ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం (పిసిఆర్ పిఓఏ యాక్ట్) అమలును పర్యవేక్షించే అత్యున్నత విభాగం జిల్లా స్థాయి నిఘా పర్యవేక్షణ కమిట్టీ (డిఎల్‌బిఎంసి)ని పునర్వ్యవస్థీకరిస్తూ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన యేకుల అనితసురేష్ నాన్‌అఫీషియల్ సభ్యురాలిగా నియమితులయ్యారు.జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో జిల్లా ఎస్పీ,మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్సీ లు,ఎమ్మెల్యేలు సభ్యులుగా ఉంటారు.జిల్లాలో ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలపై జరిగే అకృత్యాలను అరికట్టడం,నమోదైన కేసుల విచారణను వేగవంతం చేయడం,బాధితులకు ప్రభుత్వంనుండి అందాల్సిన తక్షణ ఉపశమనం,పునరావాస సౌకర్యాలను పర్యవేక్షించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత.ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న భూమి సమస్యలు,సామాజిక వివక్షత,ఇతర వేధింపులకు గురైన బాధితులకు న్యాయం చేకూర్చడంలో ఈ కమిటీ కీలక పాత్ర పోషించనుంది.తన నియామకంపై యేకుల అనితసురేష్ స్పందిస్తూ జిల్లాలో ఎస్సీ,ఎస్టీల హక్కుల పరిరక్షణకు ఈ అవకాశం కల్పించిన ప్రభుత్వానికి,జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. క్షేత్రస్థాయిలో బాధితులకు అండగా ఉంటూ,ప్రతి మూడు నెలలకు జరిగే సమీక్షా సమావేశాల్లో స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.భూమి సమస్యలు,ఇతర వేధింపులకు గురైనవారు తమ సమస్యలను ధైర్యంగా కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు.దేవరకొండ నియోజక వర్గానికి చెందిన వ్యక్తికి జిల్లా స్థాయి కమిటీలో ప్రాతినిధ్యం లభించడం పట్ల స్థానిక ప్రజలు,దళిత సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రామాలయంలో ఉగాది పచ్చడి పంపిణీ



**మునుగోడు మార్చి 19 ప్రభాత వార్త**

మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ పరా భవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు..ఆలయ అర్చకులు బొల్లోజు శ్రీకాంత్ పంచాంగం చదివి వినిపించారు..భక్తులకు ఉగాది పచ్చడి అందజేశారు..గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.గాదరి శరణార్థి,గోలి చెన్నకేశవులు,గోలి మారయ్య, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,ముచ్చపోతుల వెంకటేశ్వర్లు, పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్,ముచ్చపోతుల బాలరాజు,కట్ట నరసింహ,దాసరి సాయి కుమార్,ముచ్చపోతుల భరత్,గాలి జీవన్,గంగుల కృష్ణయ్య,బొంత లింగస్వామి, శంకర్ , గ్రామస్థులు పాల్గొన్నారు.

# నెరవేరిన సొంతింటి కల.. పేదల కుటుంబాల్లో పండుగ సంబరాలు

**చిట్యాల రూరల్, మార్చి 19, ప్రభాతవార్త**

:కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదని, పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామన్న హామీని నిలబెట్టుకుందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. ఏళ్ల తరబడి ఎదురుచూసిన పేదల సొంతింటి కలను నిజం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రజల్లో ఆనందపు వెలుగులు నింపుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇళ్లను ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్‌తో కలిసి గురువారం రిబ్బన్ కట్ చేసి, గుమ్మడికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. గ్రామాల్లో లబ్ధిదారుల దంపతులతో గృహప్రవేశం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరాది రోజున కొత్త ఇంట్లో జీవితం ప్రారంభించడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిరుపేదలకు, అర్హులందరికీ అందజేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. మొదటి విడతలో మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి, ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల



సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేయించడం ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న మరికొన్ని ఇందిరమ్మ ఇళ్లను కూడా త్వరలో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. పేదలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమం సామాజిక సమానత్వానికి, అభివృద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సొంతింటి కల నెరవేరిన లబ్ధిదారుల ముఖాల్లో కనిపించిన ఆనందం ఈ పథకం విజయాన్ని స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. కొత్త ఇళ్లలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ, ఆయా కుటుంబాలు అభివృద్ధి పథంలో పయనించాలని కోరారు. పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ గృహప్రవేశాలు పేద ప్రజల్లో నూతన ఆశలు నింపగా, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పీడీ రాజ్ కుమార్, ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మి, తహశీల్దార్ బి. విజయ, ఎంపీవో అనుముల కోటేష్, సర్పంచులు



కాటం వెంకటేశం, బత్తుల లక్ష్మీ ప్రసన్న నర్సింహ గౌడ్, ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ, ఓర్సు సైదులు, పంచాయతీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామశాఖ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, నీలకంఠం లింగస్వామి, దేవస్థానం చైర్మన్లు బుస్సు శ్రీనివాస్, ఓర్సు రాజ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, మాజీ వైస్ ఎంపీపీ బండ కిష్టయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, మాజీ సింగిల్విండో చైర్మన్లు అంతటి శ్రీనివాస్, ఏనుగు రఘుమారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, నాయకులు అంతటి నర్సింహ గౌడ్, బండ అంజయ్య, చెరుకు స్వామి, బొడిగె బాలరాజు, గోపగోని లింగస్వామి, అనగంటి పూజనరేష్, ఏర్పుల మల్లీశ్వరి వెంకటేశం, గంట్ల తిరుమల్ రెడ్డి, ఏర్పుల నర్సింహ, సాగర్ల నాగరాజు, దోర్నాల రామచంద్రం, అందె రాములు, బడే రవి, కుంభం కిష్టయ్య, చెరుకు రామలింగం, అన్నెబోయిన రమేష్, కుంభం భాషయ్య, బుస్సు మధు, యకారిమత్స్యగిరి, దొంతరబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## పన్నాలగూడెం లో కవి సమ్మేళనం

నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 19




నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించిన కవి సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవులు సమాజంలోని సమస్యలు, ప్రజల ఆకాంక్షలు మరియు అభివృద్ధి అంశాలపై తమ స్ఫూర్తిదాయక కవితలను వినిపించగా, సభ ఉత్సాహభరితంగా కొనసాగింది.. సాహిత్యం సమాజానికి మార్గదర్శకమని, కవులు తమ కలం ద్వారా ప్రజల్లో చైతన్యం, సామాజిక బాధ్యతను పెంపొందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అలాగే యువత సాహిత్య రంగంలో ముందుకు రావాలని ప్రోత్సహిస్తూ పాల్గొన్న కవులను ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో , సాహిత్యవేత్తలు, కవులు గింజల నరసింహారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన చార్యులు బెల్లి .యాదయ్య మరియు చామల శ్రీనివాస్ నకిరేకల్ మండల అధ్యక్షులు ఏసు పాదం కౌన్సిలర్లు లింగాల శ్రీనివాస్ బిక్షం రెడ్డి లింగాల వెంకన్న పన్నాల రాఘవరెడ్డి పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేయాలని వినతి



**చిట్యాల రూరల్, మార్చి 19, ప్రభాతవార్త**

:చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరగా పూర్తిచేసి అర్హులైన పేదలందరికీ పంపిణీ చేయాలని కోరుతూ ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు గ్రామానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలను గురువారం గ్రామ బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండ్రాంపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఏండ్లుగా అసంపూర్తిగా ఉండిపోవడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీజేపీ జిల్లా నాయకులు బొడిగె లక్ష్మయ్య, బుస్సు నరసింహ, గరిషె లింగస్వామి, బొడిగె అంజయ్య, పెద్దగోని అంజన్ కుమార్, దోర్నాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపూర్ లో వైభవంగా ఉగాది వేడుకలు

**చిట్యాల రూరల్, మార్చి 19, ప్రభాతవార్త :**



తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలోని శ్రీమహా గణపతి ఆలయంలో వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అలాగే శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ శ్రవణం నిర్వహించారు. గ్రామ ఆదాయ వ్యయాలు, రాబోయే సంవత్సర ఫలితాలను, ఏ రాశి వారికి అనుకూలంగా ఉన్నాయి, ఏరాశి వారికి ఎలా ఉందో సవివరంగా పండితులు వివరించారు. గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్, పాలకవర్గం, గ్రామస్తులు, భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు స్వామి ఆశీర్వచనాలు, ఉగాది పచ్చడి, భక్షాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు

## విప్ నియామకం పై హర్షం

**చిట్యాల, మార్చి 19, ప్రభాతవార్త**



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శాసనసభ వీపుగా నియామకంపై డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.



## ఉగాది పంచాంగ శ్రవణం



**చిట్యాల, మార్చి 19, ప్రభాతవా**

త్తెలుగు సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా స్థానిక శివాలయం కనకదుర్గ దేవాలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పూజారి దౌలతాబాద్ వాసుదేవ శర్మ పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. వివిధ రాశుల వారి ఆదాయ వ్యవయాలను ప్రజల ఆసక్తిగా విన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు యాదవ్, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, పందిరి శ్రీనివాసులు, పందిరి రమేష్, చందా రవీందర్, చికిలంమెట్ల అశోక్, జయారపు రామకృష్ణ, బాదం బిక్షపతి, బుద్ధా కృష్ణమూర్తి, ప్రొద్దుటూరు భవాని శంకర్ తదితరులున్నారు.

## కట్టంగూ లో ఉగాది పచ్చడి

**కట్టంగూర్, మార్చి 19, ప్రభాతవార్త,**

కట్టంగూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు ప్రజల కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని, ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి నిండాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు ఐక్యంగా ఉండి గ్రామాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ పెద్దలను, వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ్మా, కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది శేరి ఛత్రపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, నమ్ముల సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి గట్టిగొర్ల సత్తయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు బొడ్డుపల్లి జానకమ్మ సైదులు , అయితగోని అంజయ్య, చెరుకు రామన్న, కొంపల్లి నరసింహ, వార్డు సభ్యులు, ఏనుగు సైదులు, పులకరం శీను, కళ్యాం నాగేశ్వరరావు, ఏకుల సైదులు, చిత్తలూరు లక్ష్మీకాంత్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీను, బొడ్డుపల్లి వెంకన్న, మేడి నాగరాజు, ఊట్కూరు సాయి ఎరుకల సత్తయ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాలను అందుకున్న యాదగిరిగుట్ట అర్చకులు



**యాదగిరిగుట్ట మార్చ్ 19 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఉగాది పురస్కారాలను అందజేసింది ఇందులో భాగంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అర్చకులను ఉగాది పురస్కారాలతో సత్కరించింది. ఈ పురస్కారాలను యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ప్రధానార్చకులు కాందూరు వేంకటాచార్యులు, శివాలయం ప్రధాన అర్చకులు జి. నరసింహ మూర్తి లకు గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదగా రవీంద్రభారతిలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,దేవాదాయ శాఖా మంత్రి శ్రీమతి కొండా సురేఖ, చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ దేవాదాయ శాఖ ఎం హన్మంత రావు, కార్యనిర్వాహనాధికారి భవాని శంకర్, దేవాదాయ శాఖ ఇంటెలిజెన్స్ విభాగం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు, పురస్కారాలను అందుకున్న ఆలయ ప్రధాన అర్చకులు సంతోషం వ్యక్తం చేస్తూ ఈ పురస్కారాలను అందుకోవడం మాకు ఎంతో ఆనందదాయకం అంటూ వివరించారు. పురస్కారాలను అందుకున్న ఆలయ అర్చకులకు దేవాదాయశాఖ అధికారులు అభినందనలు తెలియ జేశారు.

## ఆలయంలో పంచాంగ శ్రవణం



**యాదగిరిగుట్ట మార్చ్ 19 (ప్రభాతవార్త ):**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఉగాది పరాభవ నామ సంవత్సరం పురస్కరించుకొని పంచాంగ శ్రవనం ను ఆలయ అర్చకులు అధికారులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పంచాంగ కర్తలు స్వామివారిని ఉద్దేశించి మాట్లాడుతూ స్వామివారికి స్వాతీ నక్షత్రం తులారాశి ఐదు ఆదాయం 14 ఖర్చుగా చెప్పగా అమ్మవారికి అశ్విని నక్షత్రం మేషరాశి 11 ఆదాయం 5 ఖర్చుగా వివరించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ స్వామివారి ఖర్చు అధికంగా ఉన్న ఈ ఖర్చును అమ్మవారు చేసుకుంటూ దేవస్థానానికి తగినటువంటి ఆదాయాన్ని అమ్మవారి రూపంలో సమకూర్చుతోందని ఆలయ అర్చకులు వివరించారు. అలాగే ఈ



సంవత్సరం పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అర్చకులు పంచాంగ కర్తలు వివరించారు అదేవిధంగా దేవస్థానానికి ఆదాయం పెరుగుతుందని అలాగే దేవస్థానానికి వచ్చే భక్తుల సంఖ్య పెరగా ఉందని తద్వారా ఆదాయం కూడా పెరిగే అవకాశం కూడా ఉందని పంచాంగ కర్తలు వివరించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక సేవలు అదృష్టంప చేసి ఆలయ తెరివీధులలో భాజా భజంద్రిలతో మంగళ వాయిద్యాలతో తిరుమల వీధులలో స్వామి అమ్మవాలను ఘనంగా ఊరేగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రాచార్యులు, దేవస్థానం ఈవో భవాని శంకర్ ఏఈఓ దౌర్బల్ భాస్కర శర్మ, ఏఈఓ రఘు, ఆలయ అధికారులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

**తుర్కపల్లి, మార్చి 19 ప్రభాతవార్త**
తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు, అన్ని గ్రామాల్లో గురువారం ఉగాది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఉదయం నుండి అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. భక్తి శ్రద్ధలతో నూతన పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరానికి ప్రజలు వీడుకోలు పలికారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సాంప్రదాయ దుస్తులను ధరించి ఉగాది పచ్చడి తయారు చేసుకుని షడ్రుచుల పచ్చడి సేవించారు. ఇంటింటికి తోరణాలు కట్టుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో సాయంత్రం పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తుర్కపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో ఎస్సై తకియోద్దీన్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను నిర్వహించి పచ్చడను తయారుచేసి పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# జిల్లా వ్యాప్తంగా ఉగాది పర్వదిన వేడుకలు





**- ఆలయాల్లో ఆధ్యాత్మిక సందడి**

**జనగామ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త :**
జనగామ జిల్లా వ్యాప్తంగా శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా గురువారం తెల్లవారుజాము నుంచే గ్రామాలు, పట్టణాలు పండుగ వాతావరణంలో కళకళలాడాయి. ఇళ్లముందు రంగవల్లులు, మామిడితోరణాలతో అలంకరణలు చేసి పచ్చదనంతో ఉగాదిని ఆహ్వానించారు. ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లాలోని ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి దేవుణ్ణి దర్శించుకున్నారు. పూజారులు వేదమంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక అర్చనలు నిర్వహించి కొత్త సంవత్సరానికి శుభాకాంక్షలు తె లి య ం చే శా ర ు . ఆలయప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడాయి.

**- పంచాంగంలో ప్రధానంగా..:**
ఉగాది ప్రత్యేకతైన పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. పండితులు నూతన సంవత్సర ఫలితాలను వివరిస్తూ రాబోయే సంవత్సరంలో వర్షపాతం, వ్యవసాయం, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిణామాలపై విశ్లేషణ ఇచ్చారు. ప్రజలు ఆసక్తిగా పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు.

**- ఉగాదిపచ్చడి - జీవన తాత్పర్యం..:**
ప్రతి ఇంటా ఉగాది పచ్చడి ప్రత్యేకంగా తయారుచేసి కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. ఈపచ్చడిలోని పదార్థాలు జీవితంలోని అనుభవాలను సూచిస్తాయి. వేపపూలు - చేదు(కష్టాలు), బెల్లం-తీపి(సంతోషం), చింతపండు-పులుపు(ఆశ్చర్యం), మిరప- కారం(ఆవేశం), ఉప్పు-రుచి(సంబంధాలు), మామిడి-కొత్తదనం(ఆశలు) ఇది జీవితంలో సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఇస్తుందని పెద్దలు వివరించారు.

**- కుటుంబాల కలయిక-సామాజిక ఐక్యత..:**
ఉగాది సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను కలుసుకుని పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. గ్రామాల్లో పెద్దలు చిన్నవారికి ఆశీర్వాదాలు అందించగా యువత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**-ప్రభుత్వ - ప్రజాప్రతినిధుల శుభాకాంక్షలు..:**
జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియచేస్తూ కొత్త సంవత్సరం అందరికి సుఖసంతోషాలు, శాంతి, అభివృద్ధి తీసుకరావాలని ఆకాంక్షించారు. జనగామ జిల్లాలో ఉగాది పండుగ ఆధ్యాత్మికత, ఆనందం, సంప్రదాయాల సమ్మేళనంగా వైభవంగా కొనసాగింది.

## ఘనంగా ఉగాది వేడుకలు

**తరిగొప్పుల, మార్చి 19 ప్రభాతవార్త :**
గురువారం ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈసందర్భంగా తీపి వంటలతోపాటు ఉగాది పచ్చడి తయారుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో సందడి నెలకొంది. పలువురు రైతులు వ్యవసాయ పనులను ప్రారంభించారు. మామిడి తోరణాలతో ఇండ్లను అలంకరించారు. తరిగొప్పుల మండలకేంద్రంలోని భక్తాంజనేయస్వామి, చెన్నకేశవస్వామి ఆలయాల్లో అర్చకులు సతీష్‌శర్మ, పరమేశ్వరయ్య పంచాగ శ్రవణం నిర్వహించారు. మండలంలోని ప్రజలు పండుగను అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు.

## ఘనంగా ఉగాది సంబరాలు

**నర్మెట, మార్చి 19 ప్రభాతవార్త :**
పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను నర్మెట మండలంలోని పలుగ్రామాలలో గురువారం ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. వేకువజామున లేసి స్నానాలు ఆచరించి గుమ్మాలకు మామిడి తోరణాలతో అలంకరించారు. షెడ్రుచులు అనగా తీపి, చేదు, వగరూ, పులుపు, కారం, ఉప్పు అన్నింటిని కొత్త కుండల్లో మిశ్రమం చేసి పచ్చడగా తయారు చేసి నైవేద్యం సమర్పించి స్వీకరించారు. అనంతరం పిల్లాపాపలు పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ భగవంతుని కోరుకున్నారు. కాగా, నర్మెట శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జంగిటి అంజయ్య, జోగిపర్తి ఉపేందర్, విద్యా సత్యనారాయణ, మహేశ్వరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణానికి నర్మెట గ్రామ సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలుగు సాంస్కృతి సాంప్రదాయాలను పాటించవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పాత సంవత్సరం చేదు తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కొత్త సంవత్సరంలో అడుగు విడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొలెపాక స్వామి, వార్డు సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొని పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు.

# దీక్షలకు మద్దతుగా నిలబడిన ప్రజా సంఘాలకు ధన్యవాదాలు



**రామన్నపేట, మార్చి 19 ప్రభాతవార్త**

రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వందపడకలుగా మార్చి బడ్జెట్లో నిధులు కేటాయించాలని సిపిఎం చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపి మద్దతుగా నిలబడిన వారందరికీ ధన్యవాదాలు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెల్లల పెంటయ్య, పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం లు అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆసుపత్రి సాధన కోసం జరిగే భవిష్యత్తు పోరాటంలో ఇదే రకంగా రాజకీయాలకతీతంగా అందరూ ఏకం కావాలని, ప్రజారోగ్యం కోసం పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. గత దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్య ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలని,వంద పడకలుగా ఏర్పాటు చేయాలని సిపిఎం మూడు రోజులపాటు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు అన్ని వర్గాల ప్రజలు, ప్రజాసంఘాలు, వ్యాపార సంస్థలు, ఉద్యోగస్తులు, జర్నలిస్టులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు మద్దతు ఇచ్చాయని, సిపిఎం నిరవధిక నిరాహార దీక్షల జయప్రదం కోసం కృషి చేశాయని తెలిపారు. నిరవధిక నిరాహార దీక్షలకు స్పందించిన రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ, స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం చొరవతో స్థానిక ఆర్డిఓ శేఖర్ రెడ్డి దీక్ష శిబిరం వద్దకు వచ్చి ఆసుపత్రి నిర్మాణం కోసం ప్రభుత్వం దృష్టి కేంద్రీకరిస్తుందని, వంద పడకల ఆసుపత్రి కోసం కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారని తనకు స్వయంగా శాసనసభ్యులు ఫోన్ చేసి వెళ్ళమని చెప్పారని చెప్పడంతో దీక్షలు విరమింప చేసినట్లు వారు తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని లేనిపక్షంలో రెండు నెలల తర్వాత దశలవారీగా ప్రజలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనను ముమ్మరం చేస్తామని హెచ్చరించారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరిగితే సుమారుగా లక్ష మందికి మెరుగైన వైద్యం అందే అవకాశం ఉందని, దీనిపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. మూడు రోజులపాటు జరిగిన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసిన ప్రజాసంఘాలకు వివిధ రాజకీయ పక్షాలకు అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహాచారి, కందుల హనుమంతు,మండల కమిటి సభ్యులు గోరిగే సోములు, నాకటి ఉపేందర్, వేముల సైదులు, శానగొండ రాము తదితరులు పాల్గొన్నారు.

## మద్యం వద్దు.. కుటుంబాలకు బలం కావాలి

**అంబాల గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధానికి ఏకగ్రీవ తీర్మానం**



**గుండాల, మార్చి 19 (ప్రభాతవార్త):**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అంబాల గ్రామంలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని మహిళా సంఘాలు ప్రారంభించిన ఉద్యమం ఉధృతరూపం దాల్చింది. గ్రామ ప్రజలు, యువకులు, పెద్దలు అందరూ ఏకమై మద్యపాన వ్యతిరేకంగా గళమెత్తడంతో గ్రామపంచాయతీ పాలకవర్గం సమావేశమై సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. గ్రామంలో మద్యపానం అధికమవడంతో కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ కూలీల సంపాదన మద్యం కోసం ఖర్చవుతుండటంతో కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోతున్నాయని, పిల్లల భవిష్యత్ దెబ్బతింటోందని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో మద్యం అమ్మకాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని నిర్ణయించారు. అనుమానాస్పదంగా మద్యం రవాణా జరిగితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, యువతను మద్యపానం నుండి దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. మహిళా సంఘాలు పహారా బృందాలను ఏర్పాటు చేసి గ్రామంలో నిఘాను పెంచాలని నిర్ణయించాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు కలిసి మోత్కూర్ ఎక్సైజ్ సీఐ, గుండాల ఎస్సైలకు వినతిపత్రం సమర్పించారు. గ్రామ పరిధిలో అక్రమ మద్యం విక్రయాలు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ ప్రజల డిమాండ్‌ను అధికారులు సానుకూలంగా స్వీకరించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ మద్యం వ్యాపారంపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా, ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలిచే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అంబాల గ్రామపంచాయతీ పాలకవర్గం మొత్తం ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ జక్కుల రాణమ్మయాదయ్య, ఉపసర్పంచ్ బీసు ప్రశాంత్, వార్డు సభ్యులు నరముల మధు, పులిగిల్ల మహేష్, బద్దం సోమిరెడ్డి, అంబాల నరసింహ, అంబాల యాదయ్య, దేశపాక రేణుక, అంబాల భాగ్యలక్ష్మి, నరముల భాగ్య, కడమంచి వెన్నెలతో పాటు గ్రామ పెద్దలు కొప్పుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## ఎస్సీలకు భారీ ఊరట

**సబ్సిడీపై వాహనాలు , వ్యవసాయ పరికరాల మంజూరి కేటాయింపులు**

**జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి అధికారి జినుకల శ్యాంసుందర్**





**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలో ఎస్సీ వర్గాల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీపై పలు ఉపాధి పథకాలను అమలు చేయనున్నట్లు షెడ్యూలు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం జిల్లా అధికారి జినుకల శ్యాంసుందర్ వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువత, చిన్న రైతులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం ఈ పథకాలను తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. యూనిట్లు, భువనగిరి మండలానికి ద్విచక్ర వాహనాల యూనిట్ల కింద ఆరు ,మూడు చక్రాల వాహనాల కింద మూడు యూనిట్లు, భువనగిరి మున్సిపాలిటీకి రెండు చక్రాల వాహనాల కింద 8 యూనిట్లు, మూడు చక్రాల యూనిట్ల కింద నాలుగు, బీబీనగర్ మండలానికి రెండు చక్రాల వాహనాల కింద 7 యూనిట్లు, మూడు చక్రాల వాహనాల కింద 4 యూనిట్లు, బొమ్మలరామారం మండలానికి రెండు చక్రాల వాహనాల కింద నాలుగు యూనిట్లు, మూడు చక్రాల వాహనాల యూనిట్ల కింద రెండు, చౌటుప్పల్ మండలానికి రెండు చక్రాల వాహనాల కింద ఐదు యూనిట్లు,మూడు చక్రాల వాహనాల కింద మూడు యూనిట్లు, చౌటుప్పల్ మున్సిపాలిటీకి రెండు చక్రాల వాహనాల కింద నాలుగు యూనిట్లు, మూడు చక్రాల వాహనాల కింద రెండు యూనిట్లు, గుండాల మండలానికి రెండు చక్రాల వాహనాల కింద 7 యూనిట్లు ,మూడు చక్రాల వాహనాల కింద 3యూనిట్లు, మోటకొండూరు మండలానికి రెండు చక్రాల వాహనాల కింద 4 యూనిట్లు, మూడు చక్రాల వాహనాల యూనిట్ల కింద 2, మోత్కూరు మండలానికి రెండు చక్రాల వాహనాల కింద 3 యూనిట్లు, మూడు చక్రాల వాహనాల యూనిట్ కింద 1, మోత్కూరు మున్సిపాలిటీ రెండు చక్రాల వాహనాల కింద 3 యూనిట్లు, మూడు చక్రాల వాహనాల యూనిట్ కింద ఒకటి, నారాయణపురం మండలానికి రెండు చక్రాల వాహనాల కింద ఆరు యూనిట్లు, మూడు చక్రాల వాహనాల కింద 3 యూనిట్లు, పోచంపల్లి మండలానికి రెండు చక్రాల వాహనాల కింద ఐదు యూనిట్లు, మూడు చక్రాల వాహనాల కింద 3 యూనిట్లు, పోచంపల్లి మున్సిపాలిటీకి రెండు చక్రాల వాహనాల యూనిట్ల కింద రెండు, మూడు చక్రాల వాహనాల కింద ఒక యూనిట్, రాజాపేట మండలానికి రెండు చక్రాల వాహనాల కింద 7 యూనిట్లు, మూడు చక్రాల వాహనాల కింద నాలుగు యూనిట్లు, రామన్నపేట మండలానికి రెండు చక్రాల వాహనాల కింద 9 యూనిట్లు, మూడు చక్రాల వాహనాల కింద 5 యూనిట్లు, తుర్కపల్లి మండలానికి రెండు చక్రాల వాహనాల కింద 4 యూనిట్లు, మూడు చక్రాల వాహనాల కింద రెండు యూనిట్లు, వలిగొండ మండలానికి రెండు చక్రాల వాహనాల కింద 10 యూనిట్లు, మూడు చక్రాల వాహనాల కింద ఐదు యూనిట్లు ,యాదగిరిగుట్ట మండలానికి రెండు చక్రాల వాహనాల కింద నాలుగు యూనిట్లు, మూడు చక్రాల వాహనాల కింద 3 యూనిట్లు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి రెండు చక్రాల వాహనాల కింద రెండు యూనిట్లు ,మూడు చక్రాల వాహనాల యూనిట్ కింద ఒకటి చొప్పున మంజూరు చేయడం జరిగిందని జిల్లా అధికారి శ్యాంసుందర్ తెలిపారు. ఈ పథకాల అమలుతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయి. యువత స్వయం ఉపాధి వైపు మళ్లి ఆర్థికంగా బలపడే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. రైతులకు ఆధునిక పరికరాలు అందుబాటులోకి రావడం వల్ల వ్యవసాయ ఉత్పాదకత కూడా పెరగనుంది. ఈ పథకం ద్వారా ఎస్సీ వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు, ఆర్థికంగా బలపడే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసిందని అధికారులు స్పష్టం చేశారు. కు అందజేయాలని ఆయన తెలిపారు.





## గ్రామ అభివృద్ధే లక్ష్యం



**బీబీనగర్, మార్చి 19 ప్రభాతవార్త:**

గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని సర్పంచ్ మందడి వెంకట్ రెడ్డి అన్నారు. మండలంలోని మాదారం గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఎన్ జి ఆర్ ఎస్ నిధులు రూ. 5 లక్షల నిధులతో గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేశాల కృషి చేస్తామని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పాలకవర్గం సభ్యులతో ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతూ గ్రామాన్ని అభివృద్ధిలో మొదటి వరుసలో నిలబెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పంజాల శ్రీరాములు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల సంతోష్ కుమార్ గౌడ్, మందడి నరసింహారెడ్డి, పంజాల సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఆత్మకూర్ ఎం శ్రీరామలింగేశ్వర ఆలయంలో పంచాంగం నిర్వహించిన చంద్రశేఖర శాస్త్రి

**ఆత్మకూర్ ఎం మార్చి 19 ప్రభాతవార్త.**

ఆత్మకూర్ ఎం శ్రీరామలింగేశ్వర ఆలయంలో పరాభవ నామ ఉగాది పండుగ సందర్భంగా గురువారం నాడు ఉగాది పచ్చడి తో పాటు అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొని ఉగాది పంచాంగం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఆలయ చైర్మన్ గుండె గాని ఐలయ్య గౌడ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు పూజారులు బ్రహ్మశ్రీ జనగామ చంద్రశేఖర్ శాస్త్రి, పూజారి గంగాధర్ గార్లచే పంచాంగ శ్రవణం నిర్వహించారు అనంతరం ఉగాది పచ్చడి తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,. మాజీ సర్పంచ్ లు జన్నాయి కోడె నగేష్ ,పి పూర్ణ చందర్ రాజు యాస ,లక్ష్మారెడ్డి, అఖిలపక్ష పార్టీల నాయకులు కోరభిక్షపతి బొబ్బల ఇంద్రారెడ్డి గజరాజు కాశీనాథ్ పోతగాని మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ రంగ శ్రీను గౌడ్ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

## ఉగాది పంచాంగ శ్రవణానికి ఎమ్మెల్యే మందుల సామెల్ హాజరు

**జాజిరెడ్డిగూడెం మార్చి 18 (ప్రభాత వార్త):**



అర్వపల్లి గ్రామంలో ఉగాది సందర్భంగా శ్రీ పరబావ నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ ఉగాది పండుగ మన సంప్రదాయాల ప్రతీకగా నిలుస్తుందని, కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజలు కూడా ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.పంచాంగ శ్రవణం ద్వారా సంవత్సర ఫలితాలను తెలుసుకుని మంచి మార్గంలో ముందుకు సాగాలని పండితులు సూచించారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేను నాయకులు, గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతించారు.ఈ కార్యక్రమంలోదేవాలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ భైరబోయిన సైదులు,మండల పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం,గ్రామ శాఖ అధ్యక్షులు రాంబాబు, నగేష్,సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజ్,స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ మహా లక్ష్మీ యాగానికి ముమ్మరమైన ఏర్పాట్లు

శ్రీశ్రీశ్రీ శ్రీ దండి శ్రీ రామచంద్రరామానుజ జీయర్ స్వామి





మిర్యాలగూడ, మార్చి 19. ప్రభాతవార్త:. విశ్వ మానవ కళ్యాణం, లోక కళ్యాణార్థం శ్రీ భాష్య కార సిద్ధాంత పీఠ వ్యవస్థాపకాచార్యులు, శ్రీ భూషిత శ్రీశ్రీశ్రీ శ్రీ దండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారి సంకల్పంతో వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈనెల 27 నుండి ఏప్రిల్ 1 వరకు మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ లో నిర్వహించే యాగం ఏర్పాట్లను ముమ్మరం చేసినట్లు శ్రీ రామానుజ జీయర్ స్వామి తెలిపారు. గురువారం ఆయన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి గందె రాము నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో యాగ నిర్వాహణకు సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 27న సాయంత్రం 5 గంటలకు స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నుండి ఎస్పీ క్యాంపు ప్ గ్రౌండ్ వరకు వేలాది మంది స్త్రీ మూర్తులు మంగళ ద్రవ్యాలు పసుపు కుంకుమలతో అత్యంత వైభవంగా వివిధ రాష్ట్రాల నుండి విచ్చేయుచున్న వాయిద్య కళాకారులతో శ్రీ లక్ష్మీ నారాయణకు స్వాగత నీరాజనాలు సమర్పించే కార్యక్రమంతో శోభాయాత్ర ఉంటుందన్నారు. యాగానికి సంబం ధించిన రోజువారి కార్యక్ర మాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రైస్ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, అసోసియేషన్ జిల్లా నాయకులు డాక్టర్ బండారు కుశలయ్య, ఉపాధ్యక్షులు గోళ్ళ రామశేఖర్, పోలిశెట్టి ధనంజయ, కోశాధికారి గందె రాము,ప్రసాద్, విదేళ్ల శ్రీనివా స్,బిజెపి జిల్లా నాయకులు పురుషోత్తం రెడ్డి, న్యాయవాది గూడూరు శ్రీనివాసరావు తదితరులున్నారు.

## మిర్యాలగూడ వార్త



## బిఆర్ఎస్ఆధ్వర్యంలో రంజాన్ కిట్ల పంపిణీ

రాష్ట్ర నాయకులు తుమ్మల ఫణికుమార్

మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త

రంజాన్ పండుగ పురస్కరించుకుని గురువారం బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. మిర్యాలగూడ మండల పరిధిలోని తుంగపహాడ్ గ్రామంలో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు తుమ్మల ఫణికుమార్ 12 మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలు అందించి మాట్లాడారు. ఆర్థిక తారతమ్యం లేకుండా పేదలంతా ఆనందోత్సహాల నడుమ రంజాన్ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాతిమా, ఫరీదా, జానీమియా, బత్తుల లక్ష్మ య్య,సీతారాం రెడ్డి,ఎం.డీ.షోయబ్ మచ్చ , రాజీవ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం ఆశయాలను సాధించాలి

వేములపల్లి, మార్చి 19 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మల్లు స్వరాజ్యం నాలుగో వర్ధంతి జరపటం జరిగింది కార్యక్రమంలో పాదూరు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్యమైన భూమిక పోషించి భూములేని నిరుపేదలకు వేల ఎకరాలు పంచిన ఘనత ఆమెకు ఉన్నది తర్వాత కాలంలో కూడా శాసన సభ్యురాలుగా పనిచేసే పేద ప్రజల కోసం ఎన్నో పనులు చేసినది. అలాంటి వారి ఆశయ సాధనలో యువత ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రెండు శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు చల్లబొట్ల ప్రణీత్ రెడ్డి, కోడి రెక్క వెంకన్న పార్టీ నాయకులు పుట్టబోనయా కోడి రెక్క మట్టయ్య జోగం వీరయ్య జడ నారాయణ గుర్రం వెంకట్ రెడ్డి సైదిరెడ్డి ఖాసీం తదితరులు పాల్గొన్నారు

## జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా బెజ్జం సాయి

మిర్యాలగూడ, మార్చి 19. ప్రభాతవార్త:.



ప్రభుత్వ పథకాలు కార్యక్రమాల అమలులో భాగంగా జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా దామరచర్ల మండలం దిలావర్పూర్ సర్పంచ్ బెజ్జం సైదులు (సాయి)ని ప్రతిపా దించారు. గురువారం ఈ మేరకు ఆయన స్థానికంగా మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా కలెక్టర్ కు నియామకానికి సంబంధించిన ఉత్తర్వుల ప్రతులను అందజేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ కమిటీలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన 8 మంది ఉన్నట్లు తెలిపారు.

## డిసిసి ప్రధాన కార్యదర్శిగా తిమ్మాపురం మహేందర్ రెడ్డి

రామన్నపేట,మార్చి 19 ప్రభాతవార్త



మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహే ✓ కార్యదర్శిగా నియవి ౦తుల య్యారు. గురువారం టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించిన డిసిసి కమిటీలో తిమ్మాపురం మహేందర్ రెడ్డికి ప్రధాన కార్యదర్శి గా అవకాశం దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి జిల్లా నాయకుడు గంగుల వెంకట్ రాజిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకటేశ్వరస్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు



రామన్నపేట, మార్చి 19 ప్రభాతవార్త

మండలంలోని ఇందిరాపాలనగరం లో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్థానిక సర్పంచ్ గర్దాసు విక్రమ్ ఆధ్వర్యంలో గురువారం పంచాంగ శ్రవణం గడికోట లక్ష్మి నారాయణ పంతులు చే నిర్వహించారు.. ఈకార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,వార్డ్ మెంబెర్ లు పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు,వరికుప్పల స్వామి,కంబాలపల్లి సత్తయ్య, కప్పల మంగమ్మ రాజు, నల్ల ఎల్లేష్,వంది నాగలక్ష్మి రాజు,కాటపల్లి యాదయ్య మాజీ సర్పంచ్, మండడి విధ్యాసాగర్ రెడ్డి,సింగంబోయిన గణేష్,రాస వెంకటేశం, సింగంబోయిన జంగయ్య ,రాజన్నగారి రమేష్, గర్దాస్ వినయ్ ,ఈర్లపల్లి మల్లయ్య,సింగంబోయిన దశరధ, బోనగిరి సంజీవ, జిట్టబోయిన వెంకటేష్, గర్దాస్ కరుణాకర్, బొల్ల నర్సింహ,కాటపల్లి మహేష్,బొల్ల నాగరాజు, కంబాలపల్లి శ్రీశైలం,నల్ల రామస్వామి, నల్ల భాస్కర్,బాజ నరేందర్,మల్లెబోయిన గణేష్,గోగికార్ రాజకుమార్, దొంత నర్సింహ,మల్లం శ్రీరాములు,వగుడాల నరేందర్,నీరుడు వెంకటేష్,జెల్ల ముత్యాలు, గొళ్ళెపెల్లి యాదయ్య, మంటి బిక్షమయ్య,బొల్ల మచ్చి, రాస సత్తయ్య,నీరుడు నరేష్,బోనగిరి మధు, వెలిమినేటి నరేష్,గర్దాస్ శ్రీకాంత్,వెలకుర్తి జనార్దన్, భూతం కుమార్,శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటి సభ్యులు వగుడాల వేణుగోపాల్, తవుటం శంకరయ్య, జోగు నరసింహా గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

## రంజాన్ తోపాలు పంపిణీ చేసిన 40వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి కృష్ణయ్య



మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త

ముస్లింల పవిత్ర మాసం రంజాన్ పురస్కరించుకొని గురువారం మిర్యాలగూడ పట్టణంలోని 40వ వార్డు కౌన్సిలర్ మిట్టపల్లి శ్రీదేవి కృష్ణయ్యల తరఫున వారి కుమారుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్ ముస్లింలకు రంజాన్ తోపా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాటి మనుషుల పట్ల ప్రేమ దయ చూపడంతో పాటు దాన గుణం పెంపొందించే రంజాన్ ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. స్నేహ పూర్వక వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని కోరిన వెంకటేష్ నియోజకవర్గ ప్రజలకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పోలేపల్లి రాము, గుండా నాగరాజు, మాజిద్ ఉన్నారు.

## సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ దే

నిడమనూరు ప్రభాతవార్త మార్చి19

నిడమనూరు మండలం రాజన్న గూడెం లో నాగార్జునసాగర్ శాసనసభ్యులు జై వీర్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిననిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం గురువారం పలు ఇళ్లను ప్రారంభించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాక లింగయ్య, ఉప సర్పంచ్ దేవి రెడ్డి నాగిరెడ్డి, కొండా శ్రీనివాసరెడ్డి, ముంగి శివ మారయ్య సూపరింటెంట్ భువనగిరి రమేష్ , కట్నామ్ వెంకటేశ్వర్లు జంగిలి నరసయ్య, ఏడుకొండలు, జంగిలి ప్రభాకర్, గోవర్ధన్, మండలి సైదులు, పాలెం అంజలి బాబు, బోగాది వల్లపు రెడ్డి, రవీందర్, ఆవుల ధనలక్ష్మి, కట్నం,సైదమ్మ కార్టూన్ రోహిణి, ఫర్జానా, బిక్షం నారాయణదాసు సరిత, బత్తుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# సంప్రదాయ సిద్ధంగా షడ్రుచుల ఉగాది ఆలయాలలో పంచాంగ శ్రవణం

**నేరేడుచర్ల మార్చి 19 ప్రభాతవార్త**

తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను గురువారం నేరడుచర్ల పట్టణము, మండలంలో అత్యంత సాంప్రదాయ సిద్ధంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, గృహాలను మామిడి తోరణాలతో అలంకరించారు, గృహస్తులు పుణ్యస్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక పూజలు చేసి వేప పువ్వు, మామిడికాయ, బెల్లము, చింతపండు, కారం, ఉప్పు,



షడ్రుచులతో తయారుచేసిన ఉగాది పచ్చడిని సేవించారు, వివిధ వ్యాపార వాణిజ్య సంస్థలు నూతన ఖాతా పుస్తకాలను ఏర్పాటు చేసుకున్నారు, మండలంలోని ప్రతి గ్రామంలో ఆయా ఆలయాలలో ఆలయ పూజారులతో పంచాంగ శ్రవణం చేశారు, పంచాంగ శ్రవణంలో ప్రపంచ,దేశ ,రాష్ట్ర రాజకీయ ఆర్థిక పరిస్థితులు, వర్షపాతము, ఆయా పంటల దిగుబడులు ధరలు వ్యక్తుల రాశుల కనుగుణంగా ఆదాయ వ్యయాలు, అవమానాలు రాజపూజ్యాలు ఏ ఏ గ్రహాలు ఏఏ వ్యక్తులకు అనుకూలంగా ఉన్నాయో వ్యతిరేకంగా ఉన్నాయో పంచాంగంలోని విషయాలను వేదపండితులు వివరించారు, స్థానిక శ్రీ కోదండ రామాలయం లో ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ, శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో ఉగ్రదండి శివప్రసాద్ శర్మ, శ్రీ విజయ దుర్గ ఆలయంలో మొలుగు శ్రీనివాసాచార్యులు, పాత రామాలయంలో ఆమంచి ఉపేందర్ శర్మ పంచాంగ శ్రవణాన్ని వినిపించారు, తెలుగు సంవత్సరాది సందర్భంగా భక్తులు ఆలయాలకు వచ్చి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడిపోయాయి, శ్రీ కోదండ రామాలయంలో ఆలయ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ధర్మకర్త రాచకొండ రామచందర్రావు, అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, శ్రీ విజయ దుర్గ ఆలయంలో చైర్మన్ కొణతం ఆదిరెడ్డిలు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షి ంచి తీర్థ ప్రసాదాలను అందజేశారు

# మాజీ సర్పంచ్ ప్రసాద్ సేవలు మరువలేనివి మాశెట్టి శ్రీహరి

**గరిడేపల్లి, మార్చి 19, ప్రభాతవార్త :**

కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నకిరేకంటి ప్రసాద్ చేసిన సేవలు మరువలేనివని రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాశెట్టి శ్రీహరి అన్నారు. మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీలో ప్రసాదు జ్ఞాపకార్థం వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ నకిరేకంటి సుధ నాగరాజుతో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్ ప్రసాద్ కొత్తగూడెం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన గ్రామ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా గుర్తింపు పొందటం అందరికీ సాధ్యపడదు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయాలతో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన సేవలు విశేషమని గుర్తుచేశారు. నేడు ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, ఉపసర్పంచి బొల్లేపల్లి అరుణ సైదులు, నకిరేకంటి రమేష్, బొల్లేపల్లి గురురాములు, నకిరేకంటి సునీత, నరేష్, నకిరేకంటి వెంకటేశ్వర్లు, బండి కార్తీక్, సరిత, రవి, వీరమ్మ, పల్ల శ్రీను, రెడబోయిన వెంకన్న, లింగయ్య, సురుగు రమాదేవి, వెంకట్, బండి పద్మ, ఎల్లేశు, కత్తి వెంకటేశ్వర్లు, చంద్రమ్మ, బండి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఉగాది పురస్కారం అందుకున్న పద్మనాభచార్యులు.

**మఠంపల్లి. మార్చి 19 ప్రభాతవార్త.**

మట్టపల్లి మహా క్షేత్రంలో ముఖ్య అర్చకులుగా పనిచేస్తున్న పద్మనాభాచార్యులు మూడోసారి గురువారం ఉగాది పురస్కారం అందుకున్నారు. హైదరాబాదులో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన ఈ పురస్కారాలకు ఎంపికైన పద్మనాభచార్యులకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ కమిషనర్ హనుమంతరావు ల చేతులమీదుగా పురస్కారం అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో, కేసీఆర్ ప్రభుత్వంలో,ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పురస్కారాలు వచ్చాయన్నారు. పురస్కారం అందుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. వీరు 32 సంవత్సరాలుగా మట్టపల్లి ఆలయంలో ముఖ్య అర్చకులుగా పనిచేస్తూ వేలాది మందికి సుపరిచితులు. పురస్కారం అందుకున్నందుకు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావ్, చెన్నూరు విజయ్ కుమార్ కార్యనిర్వాహణాధికారి జ్యోతి, సర్పంచ్ రామిశెట్టి విజయశాంతి అప్పారావు, మాజీ ఎంపీటీసీ దాసరివెంకట రమణ, సహచర అర్చకులు తదితరులు అభినందించారు.

# మేళ్ళచెరువులో ఇఫ్తార్ విందు

**మేళ్ళచెరువు మార్చి 19 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన మేళ్ళచెర్వులోగురువారం పవిత్ర రంజామ్మాస ఉపవాసదీక్షలను ఆచరిస్తున్న ముస్లీంలకు స్థానిక మసీదులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తరపున మండలము లోని అన్ని గ్రామాల ముస్లీం సోధరులకు మండల స్థాయి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసారు. ఈ సంధర్భముగా ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వము తరపున రంజాన్ తోఫా ప్యాకేట్లను అందజేసారు. ఈ కార్యక్రమాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మసీదుల, ఈద్గాల ముస్లీం మత పెద్దలు అధిక సంఖ్యలో ముస్లీంలు పాల్గొన్నారు.




# మంత్రి ఉత్తమ్ దంపతుల పేర ప్రత్యేక పూజలు.

**మఠంపల్లి. మార్చి 19 ప్రభాతవార్త.**

మఠంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దంపతులు ఆరోగ్యాలతో ఉండాలని రాష్ట్రానికి మరెన్నో సేవలందించాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉగాది పండుగ రోజున వివిధ దేవాలయాల్లో పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరాభవ నామ సంవత్సరం గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి పంటలు బాగా పండాలని కోరుతూ గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయం శ్రీ పార్వతీ రామలింగేశ్వర ఆలయం శ్రీ కనకదుర్గ దేవాలయం రామాలయం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయ పూజారి కల్లెం పుల్లయ్య శాస్త్రి ని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎశ మల్ల వీరలక్షి ్మ పాపయ్య ఉపసర్పంచ్ కొత్తపల్లి శౌరి మాజీ సర్పంచ్ ఆ దూరిస్రవంతి కిషోర్ రెడ్డి ఎక్స్ ఎంపీపీ మల్లికంటి అంజమ్మ బుచ్చయ్య మాజీ సర్పంచ్ కర్నే రమణ వెంకటేశ్వర్లు మల్లెబోయిన గోపయ్య భాష్యం వీరబాబు వల్లపు దాసు జోష్ తవిడబోయిన జోసు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సతుల స్థానంలో పతులు పదవి ఒకరిది పెత్తనం మరొకరిది .....

## అధికార కార్యక్రమాల్లో భర్త, కుటుంబ సభ్యులదే పెత్తనం

## మహిళా సాధికారికత, రాజకీయ స్వేచ్ఛ ఎక్కడ ?

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 19, ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల్లో, మున్సిపాలిటీ ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన 50!! రిజర్వేషన్ అమలులో వైఫల్యం చెందుతుంది. పురుషులతో సమానంగా స్త్రీలకు హక్కుల కోసం పోరాడే మహిళా సంఘాల నేతలు గ్రామాల్లో, పట్టణాల్లో భార్యల స్థానంలో భర్తలు, ఇతర పురుష కుటుంబ సభ్యులు వచ్చి దర్జాగా పలు ప్రభుత్వ కార్యా కళాపాల్లో పెత్తనం చేస్తుంటే ఎందుకు అడ్డుకోవ డం, ఖండించడం లేదని విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ అధికారిక కార్యక్ర మాల్లో పంచాయితీ మున్సి పల్ సమావేశాల్లో ఆమె స్థానంలో భర్త లేదా ఇతర కుటుంబ సభ్యులే వచ్చి ఆసీ నులు కావడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నా యి. పంచాయతీ మున్సిపల్ రెవెన్యూ అధికారుల సాక్షి గా ఈ సంఘటనలు జరుగు తున్న ఏ అధికారి నోరు మెదపక పోవడం గమనార్హం. ఆ పార్టీ ఈ పార్టీతో తేడా లేకుండా ప్రతి చోట పురుషా ధిక్యత స్పష్టంగా కనపడు తూ మహిళల సాధికారిత, రాజ కీయ స్వేచ్ఛ మసకబారుతుంది. ఎక్కడైతే స్త్రీ గౌరవించబడుతుందో, రాణిస్తుందో ఆ సమాజం అభి వృద్ధి వైపు పయనిస్తుంది అన్న మాటలు కేవలం నీటి మీద రాతలు గా మారుతు న్నాయి. ముఖ్యంగా హుజూర్ నగర్ నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ సర్పంచులు గా, ఉపసర్పంచులుగా, అనేక గ్రామాల్లో వార్డు సభ్యులుగా, మున్సిపాలిటీ లో అనేక చోట్ల కౌన్సిలర్ గా ప్రభుత్వం పట్టణ గ్రామీణ స్థానిక సంస్థ ల్లో కల్పించిన రాజ్యాంగబద్ధ 50 శాతం రిజర్వేషన్ల తో ఇటీవల ఆయా చోట్ల ఎన్నికై పరిపాలన రాజకీయ వ్యవహారాల్లో చురుగ్గా ఉండాల్సిన మహిళలు ఎన్నికల ప్రచారంలో తప్ప గెలిచిన తర్వాత అధికారిక కార్యక్రమాల్లో కనపడటం లేకుండాపోతున్న సంఘటన లు ఎక్కడ చూసినా కనబడుతున్నా యి. ఇటీవలే జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిపి పలు గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజాప్రతిని ధులుగా ఎన్నికైన మహిళలను సన్మానించిన అధికారులు మహి ళలకు రాజ్యాంగం ఇచ్చిన రాజకీ య స్వేచ్ఛ దుర్వినియోగం అవు తుంటే కళ్ళు మూసుకోవడం పట్ల కొంత మంది మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. మహిళలు ప్రజా ప్రతినిధులుగా గెలిచిన ప్రాంతాల్లో జరిగే ఏ అధికారిక కార్యక్రమం జరిగిన వారిని మాత్రమే అనుమతించాల ని, అక్కడ పెత్తనం చేస్తున్న ఇతర కుటుంబ సభ్యులకు వారి హక్కు లను తెలియజేయాలని పలువురు కోరుతున్నారు. రాజ్యాంగం, చట్టం కల్పించిన రాజకీయ స్వేచ్ఛను, మహిళా సాధికారికతను అనుభవించడంలో సంబంధిత మహిళా ప్రజా ప్రతినిధు లు విఫలమై గృహాలకే పరిమితం కాకుండా తాము ఎన్నుకున్న ప్రజల తో మమేకమై గ్రామాల, పట్టణాల అభివృద్ధిలో ముందుకు సాగాలని తమ హక్కులను కాపాడుకోవాలని పలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మహిళా నేతలు పేర్కొంటున్నారు



# ఘనంగా ఉగాది వేడుకలు



**. ఆలేరు, మార్చి 19 (ప్రభాతవార్త):**

ఆలేరు మండలం బహదూర్‌పేట గ్రామంలో శ్రీ పరాభవ నామ నూతన సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నూతన పెద్ద కురుమ వస్పరి స్వామి, పూజారి కుళ్ళ సిద్దులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అక్క మహంకాళి బీరప్ప గుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు తమ మొక్కులు చెల్లించుకొని నైవేద్యాలు సమర్పించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "పరాభవతి అహంకారమ్ ఇతి పరాభవః" అంటే అహంకారాన్ని అణచివేసేది అని అర్థమని తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రతి ఒక్కరికీ శుభాలు కలిగించాలని, పరాభవాల్లో కూడా భావాలను వెతుక్కుంటూ, పరుల భావాలతో ఏకీభవిస్తూ జీవించాలని సూచించారు. మనిషిలోని స్వార్థం, గర్వం జయించి ఇహలోకంలోనూ పరలోకంలోనూ ఉన్నత స్థితికి చేరాలని ఆకాంక్షించారు. అలాగే షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి లాగా ప్రతి ఒక్కరి జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కురుమ సంఘము అధ్యక్షులు కుళ్ళ చంద్ర శేఖర్, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, వట్టిపల్లి శ్రీనివాస్, మాజి పెద్ద కురుమ వస్పరి అయిలయ్య, మాజి అధ్యక్షులు బీదని కొమ్మురయ్య, కర్రే సత్తయ్య, కుళ్ళ బిక్షపతి, బర్మ శేఖర్, కుళ్ళ వెంకటేష్, వట్టిపల్లి రాజు, సిద్దిరాజు, వెంకటేష్, కర్రే భాస్కర్, వస్పరి బాలయ్య, వట్టిపల్లి లక్ష్మణ్, కుళ్ళ సిద్దులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి డాక్టర్ ఎర్రోళ్ల సంతాపం

**రాజాపేట మార్చి 19 ప్రభాతవార్త**

రాజాపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన కొమ్ము మల్లయ్య మరణంతో గురువారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు శ్రద్ధాంజలి ఘటించి కుటుంబాన్ని పరామర్శించాడు. మృతుని కుటుంబసభ్యులైన భార్య కొమ్ము భారతమ్మను తమ్ముడు పోచయ్యను కుమారులు కుమార్ శ్రీకాంత్ సుమన్ సురేష్ హరీష్ లను కోడళ్లను ఓదార్చారు . సంతాప దినం సందర్భంగా కలిసిన బొందుగుల ముఖ్య నాయకులు సర్పంచి పయ్యావుల ఎల్లయ్య, ఉప సర్పంచ్ అబ్దుల్ ఆబిద్, గ్రామ శాఖ అధ్యక్షులు గోపగాని యాదగిరి గౌడ్, మర్ల నాగరాజు, గోళ్ళూరి ప్రభాకర్, కట్ట శంకర్ లున్నారు.

## సీతారామచంద్రస్వామి వసంత నవరాత్రుల ఉత్సవాలు





**యాదగిరిగుట్ట మార్చ్ 19 (ప్రభాతవార్త):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామచంద్రస్వామి ఆలయం లో సీతారామచంద్రస్వామి వసంత నవరాత్రి ఉత్సవాలు గురువారం నుండి సోమ వారం వరకు 12 రోజులపాటు ఈ ఉత్సవాలు జరగనున్నట్లు ఆలయ అధికారులు తెలి పారు. ఈ సందర్భంగా ముఖ్యంగా 26 గురువారం రాత్రి 8 గంటల నుండి సీతారామచంద్రస్వామి వారి ఎదుర్కోలు మహోత్సవం, 27 శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సీతారా మచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవం, 28 శనివారం సీతారామచంద్రస్వామి హరి పట్టాభిషేకం రాత్రి 8 గంటల నుండి సీతారామచంద్రస్వామి వారి డోరోత్సవం, 29 ఆది వారం మధ్యాహ్నం 12 గంటల నుండి సత్యనారా యణ స్వామి వ్రతం 30వ తేదీ సోమవారం నిత్య పూజలు కంకణ విమోచనం వంటి తదితర పూజా కార్యక్రమాలు ఈ ఉత్సవాల్లో జరుగుతా యని ఆలయ అర్చకులు అధికారులు తెలిపారు. ముందుగా ప్రారంభమైన ఈ ఉత్సవాలకు ఆలయ అర్చకులు గణపతి పూజ, పుణ్యాహవాచనంతో ప్రారంభం చేసి ఆలయ పరిసరాలను గర్భాల యాలను శుద్ధమైనటువంటి గంగాజలంతో సంప్రోక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ నరసింహామూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ శర్మ సిద్ధాంతి, నాగరాజు శర్మ, ఆలయ అధికారులు ఎఈఓ రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఐలయ్య నివాసంలో పంచాంగ శ్రవణం

**యాదగిరిగుట్ట మార్చి 19 ప్రభాతవా**

పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో ఆయన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ అర్చకుల చేత పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేశారు. నూతన తెలుగు సంవత్సరాదిని పురస్కరించుకుని ఆయన స్వామి అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త సంవత్సరం శ్రీ పరాభవ నామ సంవత్సరం పంచాంగానికి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. . సిద్ధాంతులు ఈ ఏడాది ఫలితాలను, ఆదాయ వ్యయాలను వివరించగా ఆయన ఆసక్తిగా విన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రీ "పరాభవ్త నామ సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని, నియోజకవర్గ, జిల్లా రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ

**ఆలేరు, మార్చి 19, ప్రభాతవార్త:**

శ్రీ పరాభవ నామ ఉగాది నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్‌పేట గ్రామంలో పారిశుధ్య కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ వికాస్ సంస్థ చైర్మన్ పెద్ద కురుమ వస్పరి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు పాల్గొని కార్మికులకు దుస్తులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులు గ్రామాలు, పట్టణాలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని, వారు సమాజానికి ఎంతో విలువైన సేవ అందిస్తున్నారని అన్నారు. అలాగే పారిశుధ్య కార్మికులు నిజంగా గొప్ప సేవకులు, సమాజానికి దేవతలతో సమానమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, కుండే సంపత్, సంగి మైసయ్య, కుళ్ళ సిద్దులు, రాంనర్సయ్య, సాయిలు, భాస్కర్, వట్టిపల్లి లక్ష్మణ్, పల్లె మహేష్, ఉతా పవన్, వినయ్, సిద్దార, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ టీం లో ప్రతిభ కనబరిచి జట్టును గెలిపించిన ఊట్కూరు యశ్వీర్ గౌడ్.

**రాజపేట, మార్చి 19 ప్రభాతవా**



రాజపేట మండల కేంద్రానికి చెందిన ఊట్కూరు రాజు గౌడ్ కుమారుడు ఊట్కూరు యశ్వీర్ గౌడ్ హైదరాబాద్ క్రికెట్ టీం లో ప్రత్యేక ప్రతిభ కనపరుస్తూ గుర్తింపు పొందుతున్నాడు. అండర్ 16 అండర్ 19 విభాగాలలో మూడు సంవత్సరాల నుండి యశ్వీర్ గౌడ్ ఆడుతూ బీసీసీఐ సెలెక్ట్ బృందం దృష్టిని ఆకర్షిస్తున్నాడు. అండర్ 19 విభాగంలో ఛాలెంజ్ ట్రోఫీ ఫర్ ఇండియా 18 లో యశ్వీర్గౌడ్ ప్రత్యేక ప్రతిభ కనబరిచి ట్రోఫీ దక్కేందుకు కృషి చేశాడు. ప్రస్తుతం 18 సంవత్సరాల వయసున్న ఈ యువ ఆటగాడు తప్పకుండా వచ్చే ఏడాది ఐపీఎల్ ఇండియా టీం లో అవకాశం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు.

## రాజపేటలో చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



**రాజాపేట, మార్చి 19 ప్రభాతవార్త**

రాజాపేట మండల కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం గురువారం భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కోయ మధు, ఉప సర్పంచ్ నమిల కేదారి గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, నిర్వాహకులు ఎర్ర గోకుల రాజు, సట్టు నాని, ఆడెపు శ్రీశైలం, రేగు సిద్ధులు, కుమ్మరి లక్ష్మణ్, బీర్రు సురేష్, సాధన బోయిన శంకర్, యువకులు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, రాక్స్ యూత్ జై భవాని యూత్ శివాజీ యూత్ యువ కేసరి యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఇంటిపైన కాషాయ జెండా ఎగురవేసిన సర్పంచ్

**రాజాపేట, మార్చి 19 ప్రభాతవార్త**

రాజాపేట సర్పంచి కోయ మధు ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం తన ఇంటి పైన కాషాయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజపేట పట్టణ మండల ప్రజలకు హిందూ బంధువులందరికీ ఉగాది పర్వదినం నూతన సంవత్సరం శ్రీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

## ఐలయ్యను కలిసిన పలువురి నాయకులు

**రాజాపేట, మార్చి 19 ప్రభాతవార్త**

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది సందర్భంగా గురువారం ప్రభుత్వ వి ప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను పలువురు కలిసి పండుగ శుభాకాంక్షలు చెప్పారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రేణిగుంట అధ్యక్షులు బొద్దుల నగేష్, కోరే వెంకటయ్య తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## ముస్లిం సోదరులకు కానుక అందజేత

**రాజాపేట మార్చి 19 ప్రభాతవార్త**

రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సతీమణి బిర్లా పౌండేషన్ చైర్మన్ బిర్లా అనిత సహకారంతో ముస్లిం సోదరులకు రంజాన్ కానుక గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్ కుమార్, మాజీ ఎంపిటిసి కోరే వీరయ్య, కోరే మల్లయ్య, వార్డ్ మెంబర్లు పోసుగొండ మధు, గొర్రె మల్లయ్య, నాగపూర్ భాస్కర్, కొక్కొండ సిద్దులు, బుడిగ నరసయ్య, కురుమ సంఘం అధ్యక్షులు పుప్పాల కుమారస్వామి, ఎర్ర పరమేష్, రావుల హరిబాబు, కోరే కృష్ణ, రంగా లక్ష్మణ్, పోసుగొండ రాములు, పోసుగొండ బాబు, బుడిగ శీను, సాయి, బొద్దుల స్వామి, రావుల హరిబాబు, బొమ్మ జనార్ధన్, పాండు పంతులు, రాంగళ్ల బాలరాజు, నక్క మల్లయ్య, దయ్యాల మల్లేష్, బండి తిరుమలేష్, ఎండి జాఫర్, బండి చంద్రయ్య , ఎర్ర కిష్టయ్య , గొర్రె మొగులయ్య, గొర్రె అంజయ్య రాంగళ్ళ మాతయ్య ఎర్ర ఎల్లం లున్నారు.

## ఆలయాల్లో పంచాంగ శ్రవణాలు, రాశి ఫలాలు

**రాజాపేట, మార్చి 19 ప్రభాతవా**



రాజాపేట మండలంలో నూతన సంవత్సరం ఉగాది వేడుకలు అన్ని గ్రామాలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. గురువారం ఉదయం నుండి అన్ని గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. నూతన పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, శ్రీ విశ్వా వసునామ సంవత్సరానికి ప్రజలు వీడ్కోలు పలికారు. అందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. సాంప్రదాయంగా ఉగాది పచ్చడి తయారు చేసుకొని షడ్రుచుల పచ్చడి సేవించారు. ఇంటికి తోరణాలు కట్టుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో పంచాంగ శ్రవణాలు జరిగాయి. రాజపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిర ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ నూతన సంవత్సరం శ్రీ పరాభవ నామ సంవత్సర విశేషాలను రాశిఫలాలను వివరించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, పలువురు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

## నియోజకవర్గం లో ఘనంగా ఉగాది వేడుకలు

**తిరుమలగిరి మార్చి 19 ప్రభాతవార్త.**

తుంగతుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం తెలుగు సంవత్సరం నేటి నుండే ప్రారంభం కాబట్టి తెలుగు ప్రజలు ఉగాదిని అత్యంత వైభవంగా నిర్వహించుకుంటారు ఈ రోజున వేద బ్రాహ్మణుల చేత పంచాంగ శ్రవణం చేయించుకుంటారు నేటి నుండి ఆనవాయితీగా వస్తున్న ఉగాదికి చెడ్డు ఋషులతో చేసిన ఉగాది పచ్చడని ఇంటిలో కుటుంబ సభ్యులకు కుటుంబ సమ్మేతముగా ఆ పచ్చడి నీ ఆరగిస్తారు చెడ్డు ఋషులతో చేసిన పచ్చడని ఆరగిస్తారు వారి వారి ఇష్ట దైవాన్ని ప్రత్యేకంగా అలంకలోన చేసి ప్రత్యేక పూజలు చేస్తారు తెలుగు సాంప్రదాయం ప్రకారం నీటి నుండి నూతనంగా పనులు ప్రారంభించాలన్న మన తెలుగువారు మంచి రోజులు చూసుకొని చేసుకుంటారు ఉగాదిని తెలుగు ప్రజలు అత్యంత



కీలకమైన పండుగగా కొలుచుకుంటారు ఇదే కాకుండా నేటి నుండి నూతన క్యాలెండర్ను చేసుకొని రుతువుల ప్రకారం నడుచుకుంటారు ఈ కార్యక్రమం ఎప్పటినుండో కొనసాగుతూ వస్తుంది గ్రామాలలో ఇప్పటికీ ఈ విధంగానే ప్రజలు రైతులు నడుచుకుంటున్నారు నేడు బ్రాహ్మణులు చదివే పంచాంగ శ్రవణం ప్రకారం పనులు కార్యక్రమాలు చేసుకుంటూ వెళుతుంటారు అందుకే ఈ ఉగాదికి ప్రత్యేకత ఉంటుంది.

## తెలుగు సంవత్సరంలో అందరి జీవితంలో ఆనందం వెల్లు విరియాలి

**సూర్యాపేట టౌన్, మార్చి 19, ప్రభాతవార్త:**

ఉగాది తెలుగు సంవత్సరారంభాన్ని సూచించే ముఖ్యమైన పండుగ అని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి పేర్కొన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉగాది పండుగ సందర్భంగా నూతన కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ప్రజలకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ నూతన సంవత్సరం మీ కుటుంబాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం విజయాలను నింపాలని, ప్రకృతి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం సమృద్ధిగా పంటలు పండాలని రైతులు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఏడాదిలో కొత్త ఆశలు, కొత్త ఆశయాలతో అందరూ కలిసిమెలిసి, సంతోషంగా పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మున్సిపల్ అధికారి ప్రసాద్, కౌన్సిలర్ గుణగంటి హేమా సతీష్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, కక్కిరేణి శేఖర్, వల్లల శేఖర్, ప్రవీణ్, రవి, శోభన్, శివ, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పది

**సూర్యాపేట టౌన్, మార్చి 19, ప్రభాతవార్త**

అమావాస్య తిథి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఏ రీజియన్ 5 ఆర్సీ యామా సంతోష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానమెంతో గొప్పదని అన్నారు. అన్నదానంతో ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని తెలిపారు. ఎన్నో వేల జన్మలకు గాని మానవ జన్మ ప్రాప్తించదని, అటువంటి జన్మనిచ్చిన మన పూర్వీకులను గుర్తుంచుకుని ప్రార్థించాలని పేర్కొన్నారు. అమావాస్య తిథి రోజున పితృ దేవతలకు పూజలు చేసి, వారిని స్మరించుకోవడం అన్ని విధాలుగా శుభాలను చేకూరుస్తుందని అన్నారు. ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాన



కార్యక్రమానికి దాతల సహకారం మరువలేనిదని అన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా స్వర్ణ కంచి జువెలరీ అండ్ టెక్స్ టైల్స్ వారి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐపిసి గుడుగుంట్ల విద్యాసాగర్ బిక్కుమల్ల కృష్ణ, ,సీనియర్ సిటిజన్ క్లబ్ అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ కలకోట లక్ష్మయ్య, భానుపురి సేవా బృందం శ్రీరంగం రాము, గుండా అశోక్, కందిబండ సూరయ్య దాత చందా వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఉగాది పండుగ సందర్భంగా ప్రతి ఇంటి పై కాషాయ జండా ఎగర వేయాలి



**ఆత్మకూర్ ఎం మార్చి 19 ప్రభాత వార్త**

పరాభవ నామ ఉగాది పండుగ సందర్భంగా ప్రతి హిందువు ప్రతి ఇంటిపైన కాషాయ జెండా ఎగురవేయాలని ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఉగాది పండుగ పురస్కరించుకొని ఇంటి పైన కాషాయ ధ్వజాన్ని ఎగరవేయడం వల్ల హిందువుల యొక్క ఆనవాయితీ ఉంటుందని ఆయన అన్నారు ఈరోజు శాలివాహనుడు శకునులను ఓడించి పూర్తిగా వారిని హిందూ సమాజంలో అంతర్భాగం అయ్యే విధంగా చేసిన సందర్భంగా శాలివాహన శకం ప్రారంభమైందని ఆయన అన్నారు ఉగాది రోజే ప్రారంభమైంది కాబట్టి విజయానికి గుర్తుగా పరాక్రమానిక ప్రతి కాగా కాషాయ ధ్వజాన్ని ఎగరవేస్తే హిందువుల యొక్క ఆచారం పెరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మజ్జిగ రాంబాబు సామ శ్రీనివాస్ రెడ్డి గవ్వల లక్ష్మణ్ లోడి మహేష్ గౌడ్ లోడి నిఖిల్ గౌడ్, పంజాల వివేకానంద కోర గణేష్ లోడి మణికంఠ గౌడ్, లోడి ప్రదీప్ గౌడ్ కొమరాజుల ఉదయ్ మోటే సాయి చేపూరి సాయి ,సోమేశ్వర్ గవ్వల మహేష్ కోరే దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డీపీఆర్ఓ అరుంధతికి సన్మానం



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో జిల్లా ప్రజా సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) యు. అరుంధతికి కలెక్టరేట్‌లో ఘన సన్మానం నిర్వహించారు. యూనియన్ ప్రతినిధులు శాలువా కప్పి, మెమొంటో అందజేసి ఆమె సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా అరుంధతి మాట్లాడుతూ మహిళా అధికారిణిగా తనను గౌరవించడం ఆనందంగా ఉందని, ఈ సన్మానం తనకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు యంబ. నరసింహులు, జిల్లా కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్, ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు జీవి శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు మరియు అక్రిడేషన్ కమిటీ సభ్యుడు వెలిమినేటి జహంగీర్, మాజీ జిల్లా అధ్యక్షుడు జి. కృష్ణారెడ్డి, ఐజెయు యూనియన్ నాయకులు కందుకూరు సోమయ్య, పురుగుల మల్లేశం, గుండు ప్రసాద్, తాళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## మండలంలోఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు



**తుంగతుర్తి . మార్చి 19. ప్రభాతవా**

మండల పరిధిలోని వివిధ గ్రామాలలోఉగాది పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు తమ తమ గృహాలలో ఉగాది పచ్చడిలను తయారుచేసి ఆరాగించారు. సాయంకాలం వేళ ఆయా గ్రామాల్లోని దేవాలయాలలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజారులు శంకరమంచి శేషు శర్మ కాటూరి రామాచార్యులు పంచాంగాన్ని చదివి ఈసంవత్సరంలో జరగబోయే వర్షాభావ పరిస్థితులు పంటలు పండే విధానాన్ని ఏ రకపు పంటలు పండుతాయో రైతులకు వివరించి తెలిపారు . ఈ సంవత్సరం వ్యవసాయ రంగానికి అనుకూలంగా ఉందని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడివ్యవసాయ రంగానికి అనుకూలంగా ఉందని తెలిపారు . ఈ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందోత్సవాలతో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు తదితరులుపాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు



**తిరుమలగిరి మార్చి 19 ప్రభాతవార్త.**

శ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సర ఉగాది పండగ సందర్భంగ తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్ ఎర్పాటు చేసిన శ్రద్ధుచుల ఉగాది పచ్చడిని స్వీకరించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈసందర్భంగా వారు తుంగతుర్తి నియోజక వర్గ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కన్వీనర్ కందుకూరు లక్ష్మయ్య కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్ కన్నెబోయిన మల్లయ్య రాజు రెడ్డి పత్తి పురం సుధాకర్ గుండెపురి సర్పంచ్ కొంగు సోమన్న పేరాల నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అద్దంకి విప్ గా నియమితులైనందుకు హర్షం.

**తిరుమలగిరి మార్చి 19 ప్రభాతవార్త.**

శాసనమండలిలో ప్రభుత్వ విప్ గా నియమించినందుకు రాఘవపురం సర్పంచ్ ధనవ చిరంజీవి నాయక్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ రెండు సార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయి నేడు ఎమ్మెల్సీగా పని చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం విప్ గా



నియమించినందుకు అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాలుగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త మద్దతు తెలపాలని ఆయన కోరారు.

## సాయిబాబా ఆలయంలో పంచాంగ శ్రవణం

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 19, ప్రభాత వార్త**

: హుజూర్ న గర్ పట్టణంలోని షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం సాయంత్రం అత్యంత భక్తి శ్రద్ధలతో సాయంత్రం తెలుగు ప్రజల సంవత్స రాది శ్రీ పరాభ నామ సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరించుకొ ని విష్ణు బొట్ల హరిప్రసాద్ శర్మ చే పంచాంగ ఫఠనం నిర్వహించారు. ఈ తెలుగు పరాభవ నామ సంవ త్సరము ఉగా ది అందరికి సుఖ సంతోషాలు కలుగజేయాలని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు త్రిపుర మళ్ళ అంజ య్య సెక్రటరీ ఒరుగంటి నాగేశ్వర రావు, ట్రెజరర్ శేఖర్, గజ్జి ప్రభాకర్, కుక్కడపు రామ్మోహన్, కొత్త శ్రీనివా సరావు



వూరే వెంక య్య, తండు సైదారత్నం కమిటి సభ్యుల ప్రము ఖులు భక్తులు పాల్గొన్నారు

## రంజాన్ ఉపవాస దీక్ష విరమణ పురస్కరించుకుని ముస్లింలకు ఇఫ్తార్ విందు

హుజూర్ నగర్ రూరల్,మార్చి 19 , ప్రభాతవార్త : రంజాన్ ఉపవాసదీక్ష పురస్కరించుకుని హుజూర్ నగర్ మండలం లోని మర్రిగూడెం మజీదే నూర్ లో సర్పంచ్ నాజియా పాషా ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా హాజరైన పీసీసీ సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో పేద ధనిక అనే తేడా లేకుండా ప్రతి ముస్లిం నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేసి అల్లా కృప కు పాత్రులు అవుతారని అన్నారు . ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి , సేవాభావం,సామరస్యం , సోదర భావం , సామరస్యం, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగరి సత్యనారాయణ,



మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కరక్కాయల గూడెం సర్పంచ్ వెంకటేశ్వర్లు, సయ్యద్ అజ్మతుల్లా, ఉప సర్పంచ్ ఆదినారాయణ, సయ్యద్ జానీ మియా, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మోలానా, తోట బిక్షం, రబ్బాని, మైనుద్దీన్, అల్లా బక్ష,మీరాస, గళ్ళ శీను, సన్నిధి వెంకట నరసయ్య, గల్ల నాగయ్య, పేరుపొంగు మల్లేష్, రహమతుల్లా, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ప్రభుత్వ ఇఫ్తార్ విందు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జామా మసీదులో ప్రభుత్వం తరఫున మైనార్టీ సోదరులకు గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.మండల మైనారిటీ అధ్యక్షులు జమాల్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు.శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల ప్రకారం ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్,వల్లంపట్ల సర్పంచ్ విజయ్,అధికార ప్రతినిధి పసుల వెంకన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాట్ల వీరేశం, అంతగిరి వినయ్ కుమార్,సోషల్ మీడియా అధ్యక్షులు కాసుపాక రమేష్,మత పెద్దలు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఉగాది నాటక ప్రదర్శనలు

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

ఉగాది పర్వదినం రోజున అనాది నుండి వస్తున్న ఆచారాలను మరువకుండ గూడెం గ్రామ మాల సంఘం పెద్దమనుషుల ఆధ్వర్యములో సత్యవంతుడు,సావిత్రి,అశ్వపతి రాజుల వేషాలు వేసుకొని నాటక ప్రదర్శనలు, భజనలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాల సంఘం పెద్దమనిషి ఈరుగు నర్సయ్య మాట్లాడుతూ తాత ముత్తాతలనుండి వస్తున్న ఆచారాలను,పండుగలను,సంప్రదాయాలను మరచిపోకుండా అప్పటి పండుగలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు.ప్రతి ఏటా ఉగాది పండగ రోజు సత్యవంతుడు,సావిత్రి, ఆశ్వపతి రాజుల వేషాలను వేసి,భజనలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ తాటిపెల్లి శంకర్,గుంటుకు ప్రసాద్,గంగమద్రి అనంతయ్య,ఇరుగు నరసయ్య,పల్లె దేవయ్య,గంగమద్రీ శ్రీను, సబ్బని మల్లేశం,ఏర్పుల రాజు, ఏర్పుల బుధయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ఉగాది వేడుకలు

**భక్తిశ్రద్ధలతో సాగిన పంచాంగ శ్రవణం స్వామివారిని దర్శించుకున్న అశేష భక్తజనం**

**సిరిసిల్ల అర్బన్ (ప్రభాత వార్త):**

స్థానిక నెహ్రూ నగర్‌లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి, స్వామివారికి ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పండుగ వాతావరణంలో భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ ఉగాది వేడుకల్లో భాగంగా సాయంత్రం ఆలయ ప్రాంగణంలో పండితుల ఆధ్వర్యంలో ఖిపంచాంగ శ్రవణంఖి కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ నూతన పరాభవ నామ సంవత్సరంలో గ్రహగతులు, రాశి ఫలాలు, వాతావరణం, పాడిపంటలు ఎలా ఉండబోతున్నాయన్న విషయాలను పండితులు భక్తులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. అనంతరం, ఉగాది పచ్చడిలోని షడ్రుచుల ప్రాముఖ్యతను భక్తులకు తెలియజేస్తూ, పచ్చడిని ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్తలు పాలుపంచుకున్నారు. అలాగే ఆలయ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు, సభ్యులు, నెహ్రూ నగర్ కాలనీ వాసులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అందరూ స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, ఆశీస్సులు పొందారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్**

**చందుర్తి ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలను మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గసికంటి ప్రభాకర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. రాజకీయ లబ్ధి కోసం అనునిత్యం ప్రజల్లో ఉండే ప్రజా నాయకుడి వ్యక్తిత్వాన్ని కించపరచడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆది శ్రీనివాస్ ధరించే వాచ్ విలువ కోటి రూపాయలంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, ఇది పూర్తిగా ఫేక్ న్యూస్ అన్నారు.

ఈ అసత్య ప్రచారాల వెనుక కేటీఆర్ హస్తం ఉందని ఆరోపించారు. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి ఎదిగిన బీసీ నాయకుడి ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు వార్తలను ప్రసారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు .నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడిపై బురదజల్లడం దురదృష్టకరమని, రాజకీయాల్లో నిర్మాణాత్మక విమర్శలు ఉండాలి కానీ చిల్లర ఆరోపణలు సరి కాదన్నారు, రానున్న రోజుల్లో ప్రజలు టిఆర్ఎస్ కు ప్రజలు గట్టి బుద్ధి చెప్తారన్నారు

## నేతన్నకు అరుదైన గౌరవం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ చౌరస్తాలో జోటా ఏర్పాటుతో నేతన్నలకు అరుదైన గౌరవం దక్కింది . మానవాళికి బట్టన్ నేసే నేతన్నకు అనునిత్యం ఉపయోగపడే జోట ను స్టాచ్యూగా పది రోడ్ల కూడలిలో ఏర్పాటు చేశారు. తమ వృత్తిని కృషిని గుర్తించి గౌరవం లభించినందుకు నేత కార్మికులు ప్రభుత్వానికి అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ జోట ( నాడే) మా జీవనోపాధికి, మా గుర్తింపుకు ప్రతీక అని నేత కార్మికుడు హరిప్రసాద్ అన్నారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



తెలుగు సంవత్సరాది స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు గురువారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలో ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పర్వదిన వేడుకలు పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయ ఎదుట వాహనాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం చుట్టూ వాహనాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయంలో గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ పంచాంగ శ్రవణం గావించారు. గ్రామానికి చెందిన పెద్ద ఎత్తున ప్రజలు పంచాంగ శ్రావణంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు గ్రామ పురోహితులు ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి వేణు పంతులు తోపాటు గ్రామ పుర ప్రముఖులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆయా గ్రామాల్లో ఉగాది పర్వదిన వేడుకలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



:తెలుగు నూతన సంవత్సరాది స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను మండలములోని ఆయా గ్రామాల్లో ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు.ఆయా గ్రామాల్లో ఉన్న ఆలయాల్లోపురోహితులు పంచాంగ శ్రవణం గావించారు.వల్లంపట్ల గ్రామ విశ్వనాథ ఆలయములోజరిగిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో సర్పంచ్ విజయ్ తో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు గ్రామ పురోహితులు ఆశీస్సులు అందజేశారు.కార్యక్రమంలో ఆలయ పూజారి హన్మాండ్లు శర్మ,ఆయా గ్రామ పుర ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్లకు దుస్తుల పంపిణీ

*గరిడేపల్లి, మార్చి 19, ప్రభాతవార్త :*
పండుగ ఆనందం ప్రతి కష్టజీవికి చేరాలని డ్రైవర్లు సమాజానికి కీలకమైన వారని ఉపసర్పంచి జోగు అరవింద రెడ్డి అన్నారు. ఉగాది పండుగ



సందర్భంగా గురువారం మండలంలోని పోనుగోడు గ్రామంలో జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రింబవళ్లు శ్రమించి దేశ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతున్న డ్రైవర్లకు తమ వంతు సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో బత్తిని అంజయ్య, ఎసి రెడ్డి, బక్కిరెడ్డి అనంత్, నాగయ్య, అనంతు నాగేంద్రబాబు, గాలి లక్ష్మారెడ్డి, బొద్దుల గురవయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఉగాది వేడుకలు బ్రహ్మం గారి గుడి వద్ద అన్నదానం

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 19, ప్రభాత వార్త*
హుజూర్ నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్ లో ఉన్న శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామిగుడి వద్ద శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా గురువారం ఆలయ కమిటీ చైర్మన్ రాగి రాజ శేఖర్



ఆధ్వర్యంలో కళ్యాణం, అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల మున్సి పల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలుపొందిన కౌన్సిలర్లు 17 వార్డు బెల్లంకొండ సంధ్య అమర్ గౌడ్, 16 వార్డు చిట్టిపోతుల భద్ర మ్మ తో పాటు మాజీ వైస్ చైర్మన్ జక్కల నాగేశ్వరావులను ఆయన ఘనంగా సన్మానించారు. అలాగే దేవాలయంలో జరిగిన పూజా కార్యక్ర మాల్లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్, నరసింహచారి, బీఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ పట్టణ ప్రధాన కార్య దర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, గోదూ రు బ్రహ్మ చారి, ఉపేంద్ర చారి, శ్రీని వాసచారి ఆలయ కమిటీ నిర్వాహ కులు పర్వతం సతీష్, నవీన్ తది తరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

*నేరేడుచర్ల మార్చి 19 ప్రభాతవార్త*
నేరేడుచర్ల లోని జాన్ పహాడ్ రోడ్ మసీదు లో రంజాన్ మాసం సందర్భంగా గురువారం సాయంత్రం మండల , పట్టణ బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు , మాజీ డిసిసిబిడైరెక్టర్ కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి , మాజీ ఎంపీపీ సీనియర్ చెన్నబోయిన సైదులు , మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, ఇంజమూరి యశోద రాములు,కౌన్సిలర్లు గూగులోతు రవీందర్ నాయక్, వాన జ్యోతి శేఖర్, వస్కుల సుదర్శన్,వెంకన్న గౌడ్, పాల్వాయి కృష్ణమూర్తి,రాపోలు నవీన్, మైనార్టీ నాయకులు హుస్సేన్,కుమార్,నందిపాటి గురవయ్య , భరత్, లకుమల్ల నాగరాజు, నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా ఉగాది వేడుకలు పంచాంగ శ్రవణములు

*మేళ్ళచెరువు మార్చి 19 ప్రభాతవార్త:*
స్థానిక శ్రీఇష్టకామేశ్వరీసమేత శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామి శ్రీగోదాభూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి, రామాలయం, వీరభహ్మేంద్ర స్వామి ఆలయాలలో గురువారం ఉగాది వేడుకలు, పంచాంగశ్రవణములు, గ్రామో



త్సవములు అత్యంత ఘనంగా జరిగాయి. నూతన సంవత్సరములో సకాలములో వర్షాలు కురవాలని, పాడిపంటలు పుష్కలంగా లభించాలని, ప్రజలంతా సుఖసంతోషములతో, ఆయురా రోగ్యములతో జీవించాలని ప్రత్యేక పూజలు, అభిషేకములు, అర్చనలు, శాస్త్రోక్తంగా నిర్వహించారు. అన్ని దేవాలయాలలో గ్రామప్రజలకు నూతన సంవత్సర విశేషములు, వివరములు, పంచాంగము ద్వారా వివరించారు. మండలములోని అన్ని గ్రామాలలో, అన్ని దేవాలయాలలో ఉగాది పూజలు, వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో వెండ్లి లచ్చయ్య, నాగేళ్ళ శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, భాణుకిరణ్శర్మ, సాయిమహేశశర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మట్టపల్లిలో ఘనంగా ఉగాది వేడుకలు.

*మఠంపల్లి. మార్చి 19 ప్రభాతవార్త.*
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు ఉగాది పండుగను పురస్కరించుకొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు మట్టపల్లి చేరుకుని స్వామివారిని దర్శించుకుని పూజా



కార్యక్రమాల్లో పాల్గొన్నారు సాయంత్రం ఆలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారుమండల వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు పంచాంగ శ్రవణం కార్యక్రమాలను ఆయా దేవాలయాల అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం, వేణుగోపాల స్వామి ఆలయం, శ్రీ పార్వతి రామలింగేశ్వర ఆలయాలలో ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు అర్చనలు జరిగాయి ఆలయ అర్చకులు సోమయాజుల సూర్య నారాయణ మూర్తి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం ఆలయ ప్రాంగణంలో ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహి ంచారు నూతన సంవత్సరంలో దేశం, రాష్ట్రం, గ్రామము మరియు ప్రజల యొక్క రాశి ఫలాలు గ్రహస్థితులు ఏ విధంగా ఉన్నాయో క్షుణ్ణంగా తెలియ జేశారు అనంతరం ఉగాది పచ్చడి వితరణ తీర్థప్రసాద వినియోగ కార్యక్ర మాలను నిర్వహించారు ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మర్రిగూడెం గ్రామంలో ఇఫ్తార్ విందు

*హుజూర్ నగర్ రూరల్,మార్చి 19,ప్రభాతవార్త*
హుజూర్ నగర్ మండలం మర్రిగూడెం గ్రామంలో రంజాన్ ఉపవాస దినాల సందర్భంగా గ్రామ సర్పంచ్ నాజియా పాషా ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు గురువారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, పీసీసీ సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగరి సత్యనారాయణ, కరక్కాయల గూడెం సర్పంచ్ వెంకటేశ్వర్లు, సయ్యద్ అజ్మతుల్లా, ఉప



సర్పంచ్ ఆదినారాయణ, సయ్యద్ జానీమియా, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మోలానా, తోట బిక్షం, రబ్బాని, మైనుద్దీన్, అల్లా బక్ష,మీరాస, శీను, సన్నిధి వెంకట నరసయ్య, గల్ల నాగయ్య, పేరుపొంగు మల్లేష్, రహమతుల్లా, ఇబ్రహీం, పాల్గొన్నారు.

## గరిడేపల్లిలో ఘనంగా పంచాంగ శ్రవణం

*గరిడేపల్లి, మార్చి 19, ప్రభాతవార్త :*
మండల కేంద్రమైన గరిడేపల్లి లోని అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం ఉగాది పండుగ పురస్కరించుకుని పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ చైర్మన్ మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ తెలుగు సంవత్సరాది పండుగ సందర్భంగా పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈ సందర్భంగా గ్రామ పూజారి కొంపెల్ల కృష్ణశాస్త్రి పంచాంగ శ్రవణ కార్యక్రమంలో భాగంగా ఆదాయ వ్యయ విషయాలపై వివరించారు. నామ నక్షత్రం జన్మ నక్షత్రం ఆధారంగా పరాభవ నామ సంవత్సర కాలంలో జరగబోయే విశేషాలను ఆయన తెలిపారు. పంచాంగ శ్రవణం సందర్భంగా ఆంజనేయస్వామి దేవాలయంలో ఒరుగంటి సుజాత భగవద్గీత శ్లోకాలు, విష్ణు సహస్రనామాలు చదివి అలరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, గరిడేపల్లి గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, ఒరుగంటి శ్రీనివాస్, పెండెం ముత్యాల గౌడ్, ఎడ్ల అంజన్ రెడ్డి, త్రిపుర సుధాకర్ రెడ్డి, మేకపోతుల అఖిల్, కొలిపాక కృష్ణ, మేకపోతుల నాగయ్య, కుక్కునూరు సైదులు, శ్రీరంగం ప్రసాద్, ఒరుగంటి వీరస్వామి, ఇలీంద్ర సురేష్, ఆలయ అర్చకులు సుదర్శన శ్రీనివాసాచార్యులు, రాజన్ ఆచార్యులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు..... ఆలయాల్లో శ్రవణ పంచాంగం.

*వీణ వంక, ప్రభాత వార్త:*
వీణ వంక మండల కేంద్రంతో పాటు మండలములోని 26 గ్రామాల్లో గురువారం నూతన తెలుగు సంవత్సరాది ప్రభావనా మ రోజున ఉగాది వేడుకలు ప్రజలు ఘనంగా జరుపు కున్నారు.ఈ సందర్భంగా ప్రజలు ఉదయాన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి,షడ్రుచులు కల్గిన పచ్చడి సేవించారు.కష్టసుఖాల కలయికే పండుగా ఉద్దేశ్యం ఆలయాల్లో పంచాంగ శ్రవణం......వీణ వంక మండలం కేంద్రం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో వేద పండితుడు శ్రీ గూడ జగదీశ్వర ఆధ్వర్యములో ,అదే విధంగా మండలములోని గ్రామాల్లో ఆలయాల్లో అర్చకులు పరాభవ నామ సంవత్సరం లో ప్రజలు వారిని రాశి ఫలాలను అడిగి తెలుసుకోగా,పండితులు దేశ ప్రజలకు ఒనగూరే లాభాలు, నస్టాల పై పంచాంగాని వివరించగా ప్రజలు శ్రవణం చేశారు.



## కన్నుల పండుగగా పరాభవ నామ ఉగాది వేడుకలు





**మోత్కూరు, మార్చి 19 ప్రభాతవార్త:**
మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో పరాభవ నామ ఉగాది వేడుకలు కన్నుల పండుగగా, ఆధ్యాత్మిక వైభవంతో ఘనంగా జరిగాయి. సంప్రదాయ సౌరభంతో సాగిన ఈ ఉత్సవాల్లో మహిళలు, చిన్నారులు, యువత, పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పట్టణమంతా ప్రత్యేక అలంకరణలతో ముస్తాబై పండుగ శోభను చాటింది. ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన శివసత్తుల ఆటపాటలు భక్తులను అలరించగా, అనంతరం మహిళలు, యువతులు డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా బయలుదేరి గ్రామ దేవతలకు బోనాలను సమర్పించారు. ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్ల బండ్లు, ఆటోలు, డీసీఎంలు, కార్లు, ట్రాక్టర్లు ఈ ఊరేగింపులో ఆకర్షణగా నిలిచాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బోనాల ప్రదర్శన నిర్వహించిన అనంతరం, భక్తులు చెరువు కట్ట వద్ద కొలువై ఉన్న తూర్పు ముత్యాలమ్మ, సుందరయ్య కాలనీలోని పడమర ముత్యాలమ్మ ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు అమ్మవారికి కోళ్ల బలి ఇస్తూ తమ మొక్కులు తీర్చుకోగా, మహిళలు వడి బియ్యం పోసి, పట్టు వస్త్రాలు సమర్పించి భక్తి భావాన్ని వ్యక్తం చేశారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన ట్రాక్టర్, ఎడ్ల బండ్ల ప్రదర్శనలు పండుగకు మరింత శోభను చేకూర్చగా, యువకులు ప్రదర్శించిన బైక్ స్టంట్లు ఉత్సాహాన్ని నింపాయి. మున్సిపల్ పరిధిలోని ఆరెగూడెం, జామచెట్లబావి, కొండాపురం గ్రామాల్లోనూ ఉగాది వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. అక్కడ కూడా మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఇన్స్పెక్టర్ సి వెంకటేశ్వర్లు నేతృత్వంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం రామలింగేశ్వర స్వామి ఆలయంలో పురోహితులు పంచాంగ శ్రవణం నిర్వహించి, నూతన సంవత్సర ఫలితాలను వివరించారు. ఈ వేడుకలతో మోత్కూరు పట్టణం భక్తి, సంప్రదాయం, ఉత్సాహం కలిసిన సాంస్కృతిక వేదికగా మారి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.

## పేదల సొంతయింటి కళ సాకారమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం



**మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త**
పేద ప్రజల సొంతయింటి కళను సాకారం చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. గురువారం ఉగాది పండుగ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు లబ్ధిదారులు నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభం చేసిన ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర సంవత్సరాలలో నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించినట్లు పేర్కొన్నారు. త్వరలో పట్టణ ప్రాంత పేదలు మరో 2500 ఇండ్ల నిర్మానానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదల అభివృద్ధి విస్మరించి కమిషన్ల కోసం రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చింది అన్నారు. కాంగ్రెస్ పాలనలో పేదలకు సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## యుద్ధం వద్దు శాంతి కావాలి

### సామ్రాజ్యవాద యుద్ధాన్ని వ్యతిరేకిద్దాం!

**నల్గొండ టౌన్ మార్చి 19, ప్రభాతవార్త:**



నల్గొండ పట్టణంలోని యుటిఎఫ్ భవన్ లో గురువారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మరియు తెలంగాణ సాహితి నల్లగొండ జిల్లా శాఖల సంయుక్త నిర్వహణలో యుద్ధం వద్దు శాంతి కావాలి సామ్రాజ్యవాద యుద్ధాన్ని వ్యతిరేకిద్దాం అనే అంశంపై సామాజిక కవి సమ్మేళనం నిర్వహించబడింది. ప్రారంభ సమావేశంలో సమ్మేళనంలో పాల్గొన్న కవులను టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ లను శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసి కవిత గానం చేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ.. సామ్రాజ్యవాద యుద్ధాల వల్ల ప్రపంచంలోని అన్ని దేశాలలో అశాంతి భయాందోళనలతో ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారని, అమెరికా అధ్యక్షులు ట్రంప్ చర్య వల్ల ఇజ్రాయిల్ ఇరాన్ల మధ్య యుద్ధం వల్ల ప్రపంచంలో ఆర్థిక విధ్వంసం, సామాజిక అనైక్యత పర్యావరణ వ్యవస్థ దెబ్బతిని అధిక ధరలు పెరిగి పేదరికంతో అత్యధిక ప్రాణనష్టం జరుగుతున్నదని దీని ద్వారా సాధించేది ఏమీ లేదని అన్నారు. మేరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మరియు తెలంగాణ సాహితి సామాజిక బాధ్యతతో కవి సమ్మేళనం నిర్వహించడం అభినందనీయం అన్నారు. బైరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం గురువారం యుద్ధ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో సమకాలీన సమస్యను ఈ సమ్మేళనం అంశంగా ఎంచుకోవడం సామాజిక స్ఫూర్తిని చాటే విధంగా ఉంది అన్నారు. డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ.. యుద్ధం ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తుందని, ఎన్నో ఏళ్ల ప్రపంచ ప్రగతి అంతా క్షణాల్లో వినాశనం అవుతుందన్నారు. సామ్రాజ్యవాదులు తమ స్వార్థం కోసం యుద్ధాన్ని కోరుకుంటారని, ఇతర దేశాలపై తమ ఆధిపత్యాన్ని కలిగి ఉండడం కోసమే ప్రపంచ శాంతికి భంగం కలిగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కవులు రచయితలు డాక్టర్ పగడాల నాగేందర్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, భూతం ముత్యాలు, బండారు శంకర్, శీలం భద్రయ్య, భాను శ్రీ కొత్వాల్, కత్తుల శంకర్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, పగిడిపాటి నరసింహ, డాక్టర్ మొహమ్మద్ హసేన, బూరుగు గోపికృష్ణ, తరుణోజు భీష్మాచార్య, పందిరి శ్యాంసుందర్, నిమ్మల భీమార్జున్ రెడ్డి, చెరుపల్లి సంధ్య, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెంలో ఉగాది పంచాంగ శ్రవణం



**. జాజిరెడ్డిగూడెం మార్చి 18 (ప్రభాత వార్త):**
జాజిరెడ్డిగూడెం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. పంచాంగ శ్రవణం సందర్భంగా పండితులు కొత్త సంవత్సర ఫలితాలను వివరిస్తూ గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొత్త సంవత్సరంలో గ్రామానికి శాంతి, సమృద్ధి చేకూరాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని సర్పంచ్ కర్నాటి వెంకన్న ఆకాంక్షించారు.

## 8వ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి

### మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,

**నల్లగొండ, మార్చి 19, ప్రభాతవార్త:**
నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్ ద్వారకా నగర్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ముత్యాలమ్మ తల్లి గుడి లకు గురువారం శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు హాజరై అమ్మల దయవల్ల పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. 8వ డివిజన్లో ఇందిరమ్మ ఇండ్లు, అండర్ గ్రౌండ్ డ్రానేజ్ పనులు, వృధాప్య పింఛన్లు, సిసి రోడ్లు, వీధిలైట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సహకారంతో మున్సిపాలిటీ నిధులతో చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. పట్టణంలో ఉన్న అన్ని వార్డుల కంటే ఎనిమిదో వార్డు చాలా వెనుకబడి ఉన్నదని ఇక్కడ అభివృద్ధి చేయవలసిన పనులు చాలా ఉన్నాయని కోరడం జరిగింది. అనంతరం తన్నీరు స్వాతి భూషణం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశనికి



హాజరైనారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ వజ్జ సంతోషిని రమేష్ యాదవ్, నల్గొండ లిఫ్ట్ సంగం అధ్యక్షులు వేముల లక్ష్మయ్య, 7వ డివిజన్ అధ్యక్షులు స్వామి గౌడ్, 10వ డివిజన్ అధ్యక్షులు చిన్నాల జానయ్య, మాజీ ఉపసర్పంచ్ జడల లింగయ్య, ఎండి జావిద్, పిల్లి రమేష్, వేముల నాగరాజు స్వామి, కన్నెబోయిన వెంకన్న, మీనయ్య, తమ్మిశెట్టి జానయ్య కాలనీవాసులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఆకస్మిక మరణం చాలా బాధాకరం మాజీ ఎమ్మెల్యే కంచర్ల



**భూపాల్ రెడ్డి మార్చ్ 19 ప్రభాతవార్త తిప్పర్తి.**
నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి . తిప్పర్తి మండలం సర్వారం గ్రామానికి చెందిన..బసువోజు వీర బ్రహ్మంగారి... గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందడంతో... సర్వారం గ్రామంలో వారి భౌతిక కాయానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి చేశారు... నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సిరిగిరి వెంకటరెడ్డి, వనపర్తి నాగేశ్వరరావు కందుల లక్ష్మయ్య, స్థానిక సర్పంచ్ తగుళ్ల శ్రీనయ్య, ఉపసర్పంచ్ గంట అంజయ్య, వార్డు సభ్యులు..గుండెబోయిన లలిత్ గంట నరసయ్య గంట రాంబాయి నరసయ్య తదితరులు వెంట ఉన్నారు

## వాసవి క్లబ్ అధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు

**హసన్ పర్తి, మార్చి 19, ప్రభాతవార్త.**
తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం పురస్కరించుకొని, హసన్ పర్తిలోని లక్ష్మి ఫంక్షన్ హాల్లో వాసవి క్లబ్ అధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ శ్రవణం పురోహితులు దహగం రమేశ్ శర్మ అధ్వర్యంలో నిర్వహించగా, ఆయన పంచాంగ పఠనంలో ఈ సంవత్సరం గురువు రాజుగా, కుజ గ్రహాలు మంత్రిగా ఉండడం వల్ల పాలకులు కర్మ యుక్తులు, ధర్మ యుక్తులు అవుతారని, ప్రజలు సుభిక్షంగా జీవిస్తారని అన్నారు. అదే విధంగా రాశి ఫలాలు, కాల మాన పరిస్థితులు, రాష్ట్ర, దేశ పరిస్థితులు, అతివృష్టి అనావృష్టి, వివాహాది శుభకార్యముల ముహుర్తాలు తదితర అనేక విషయాలు తెలియ జేశారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్ రావు మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది అయిన ఉగాదిఉగాది పచ్చడి, జీవితంలో జరిగే వివిధ అనుభవాలకు ప్రతీకాయని అన్నారు.